మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY








| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 22.03.2026 | సంపుటి : 01 | సంచిక : 75 | పేజీలు : 08 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 22.03.2026 | Volume : 01 | Issue : 75 | Pages : 08 | Cost : 2/- |


## హార్ముజ్ జలసంధిని తెరవండి

### - ఇరాన్‌కు 22 దేశాలు విజ్ఞప్తి



**న్యూఢిల్లీ,మార్చి 21 :** హార్ముజ్ జలసంధిని తెరవాలని ఇరాన్‌కు 22 దేశాలు విజ్ఞప్తి చేశాయి. దాడులు కూడా ఆపాలని కోరాయి. చమురు క్షేత్రాలు, వాణిజ్య నౌకలపై దాడులను ఖండించాయి. ఇరాన్ చర్యల వల్ల అన్ని దేశాలపై దుష్ప్రభావం పడుతోందని మిగతా2లో...

### తమిళనాడు, కేరళను ఆనుకుని

## ఉపరిత ఆవర్తనం

- 24 వరకు ఉరుములు, మెరుపులతో వర్షం
- వాతావరణ కేంద్రం వెల్లడి






## ఇరాన్ అధ్యక్షుడికి ప్రధాని మోడీ ఫోన్

**న్యూఢిల్లీ,మార్చి 21 :** ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్‌కు ఈద్, నౌరూజ్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ కాలం పశ్చిమ ఆసియాకు శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును తీసుకువస్తుందని ఆశాభావం మోడీ వ్యక్తం చేశారు. ఇరాన్ నాయకుడితో జరిపిన ఫోన్ సంభాషణలో మోడీ ఇరాన్‌లో కీలక మౌలిక సదుపాయాలపై జరిగిన దాడులను ఖండించారు. ఈ దాడులు ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తాయని, ప్రపంచ సరఫరా గొలుసులకు అంతరాయం కలిగిస్తాయని నొక్కి చెప్పారు. నౌకాయాన స్వేచ్ఛను పరిరక్షించడం, షిప్పింగ్ మార్గాలు తెరిచి సురక్షితంగా ఉండేలా చూడాలని దాని ప్రాముఖ్యతను మోడీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ మేరకు మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

# శ్రమ ఫలితం మాది... శిలాఫలకాలు మీవా?

- నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మా శ్రమ ఫలితం
- కాళేశ్వరంతో వ్యవసాయాన్ని పండగ చేశాం
- సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి మేం నిర్మించాం
- ఒక్కటంటే ఒక్క పనిచేయని రేవంత్
- ప్రాంభోత్సవాలకు రావడం..రిబ్బన్ కట్ చేయడం మీ వంతా
- మీడియా సమావేశంలో మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట,మార్చి 21 :** సిద్దిపేట నియోజకవర్గానికి చేసిన ద్రోహం, నిధుల రద్దుపై ముఖ్యమంత్రి వివరణ ఇవ్వాలని స్తానిక ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ ప్రారంభించబోయే అభివృద్ధి పనుల్లో ఏ ఒక్కటీ కాంగ్రెస్ ఇచ్చిందని లేదని.. అవన్నీ బీఆర్ఎస్ హయాంలో నిర్మించుకున్నవే అని తెలిపారు. శ్రమ ఫలితం మాది, శిలాఫలకాలు మీవా? అంటూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఘాటు విమర్శలు చేశారు. సీఎం రేవంత్ ఆదివారం సిద్దిపేట పర్యటన నేపథ్యంలో పలు ప్రశ్నలు సంధించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మేం అసెంబ్లీలో చేసిన ఒత్తిడితోనే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చిందని హరీశ్ రావు తెలిపారు. మా పోరాటం ఫలితంగానే ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా



కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను హరీశ్ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో 365 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి రేపు ప్రారంభించే ఆయిల్ ఫ్యాక్టరీ 2021లోనే ప్రారంభించాం. ఈ ఆయిల్ ఫామ్‌కి ప్రాణాధారం కాళేశ్వరం ప్రాజెక్టు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం అన్న రేవంత్ రెడ్డి తన వైఖరి మార్చుకోవాలి. కాళేశ్వరాన్ని అడ్డుకోవడానికి ఆయన అనేక ప్రయత్నాలు చేశారు. మొక్కవోని దీక్షతో పూర్తి చేసింది మేము. మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల్లో రంజాన్ సందడి

ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

హైదరాబాద్ ఈద్గా వద్ద ప్రత్యేక ఏర్పాట్లు




## ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి నేడు సిఎం రేవంత్ ప్రారంభం

- భారీగా ఏర్పాట్లు చేసిన వ్యవసాయాధికారులు
- రైతుబంధు నిధులను కూడా విడుదల చేయనున్న సిఎం
- సిఎం రాకతో నర్మెట్టలో భారీగా బందోబస్తు..ఏర్పాట్లు




# ఆర్థిక వ్యవస్థపై యుద్ధ ప్రభావం

డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం

రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలు: రాహుల్



**న్యూఢిల్లీ,మార్చి 21 :** పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో దేశీయ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. రూపాయి విలువ పత నం, ఇంధనం ధరలు పెరగడం రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. 'డాలర్‌తో పోల్చిస్తే రూపాయి విలువ ఆల్ టైమ్ కనిష్టానికి మిగతా2లో...

### ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా

# అమలు లేదు

- వాటికి చట్టబద్దత కల్పించాలని ప్రైవేట్ బిల్లు పెడతాం
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,మార్చి 21 :** ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోసం అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వెల్లడించారు. ఈ విషయంలో అసెంబ్లీ స్పీకర్, శాసనమండలి చైర్మన్‌ను కలుస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు కాలేదన్నారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీల బిల్లుకు మద్దతు కోసం అన్నిపార్టీలకు లేఖలు రాస్తామని చెప్పుకొచ్చారు. 840 రోజులు అయినా ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు చేయట్లేదని మాజీ మంత్రి కేటీఆర్ మిగతా2తోిగతా2లో...



## ఉద్యోగులు పదవీ విరమణ వయసు పెంపు

- 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచిన ఎపి ప్రభుత్వం

**అమరావతి,మార్చి 21 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల సొసైటీ పాఠశాలల ఉద్యోగుల పదవీ విరమణ వయసును సవరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ నిర్ణయం తీసుకున్నారు. దీనిపై శనివారం మిగతా2లో...

## జీవన్‌రెడ్డితో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి చర్చలు

- పార్టీ మారే ఆలోచన విరమించుకోవాలని వినతి
- పార్టీలో అవమానం జరుగుతుంటే ఎలా అని జీవన్ నిలదీత
- భవిష్యత్ కార్యాచరణను నేడు చెబుతానన్న జీవన్ రెడ్డి



**జగిత్యాల,మార్చి 21 :** పార్టీ మారతానన్న కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డిని బుజ్జగించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్, ఎమ్మెల్యే సత్యం భేటీ అయ్యారు. గంటకుపైగా సమావేశమయ్యారు. పార్టీలో గౌరవం దక్కడం లేదని ఈ సందర్భంగా మంత్రుల ముందు జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సమస్య ఉంటే అధిష్టానంతో మాట్లాడుదామని, పార్టీ మారే ఆలోచన మంచిది కాదని సూచించారు. దీనికి జీవన్ రెడ్డి పెద్దగా స్పందించలేదు. ఈ భేటీ అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. జీవన్‌రెడ్డి 4 దశాబ్దాలుగా పార్టీలో ఉన్నారని అన్నారు. ఆయనతో అనేక అంశాలు చర్చించినట్లు తెలిపారు. ఆయన ఆవేదనను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ భేటీ అనంతరం జీవన్‌రెడ్డి మిగతా2లో...

# శ్రమ ఫలితం మాది... శిలాఫలకాలు మీవా?

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికైనా కాళేశ్వరంపై చిల్లర మాటలు మానుకో అని హితవు చెప్పారు. ఆ ప్రాజెక్టు పూర్తి చేయడంలో అనేక విధాలుగా శ్రమ పడ్డాం. 20 కోట్ల లీటర్ల నీటి నిలువ సామర్థ్యం కలిగిన పాండ్ నిర్మించాం. మలేషియా టెక్నాలజీతో ఇండియాలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించాం అన్నారు. బీఆర్ఎస్ కృషి ఫలితమే ఆయిల్ ఫ్యాక్టరీ. దాన్ని ఈరోజు రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి, రెండు పీహెచ్సీలు నేను ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండగా మంజూరు చేసి పూర్తి చేసినవి. వీటికి మీరు శిలాఫలకం వేసుకుని ప్రారంభిస్తున్నారు. ఇందులో మీరు చేసిందేమీ లేదు. మేము ఆలయాలు, విద్యాలయాలు, రిజర్వాయర్లు, జైళ్లు నిర్మించాం. రూ.78కోట్లతో 30 ఎకరాల్లో జిల్లా జైలు నిర్మించాం. కట్టించింది మేము, శిలాఫలకం మీరు వేసుకున్నారు. చేసుకో నాకేమీ ఈర్ష్య లేదు. కానీ శ్రమ ఎవరిది, శిలాఫలకం ఎవరిది?. కనపడిన ప్రతి దేవుడు మీద ఒట్టుపెట్టి రుణమాఫీ అన్నారు.. అది ఇప్పటికీ కాలేదు. సిద్దిపేట జిల్లాలో 22వేల మంది రైతులకు రూ.300కోట్ల రుణమాఫీ పెండింగ్‌లో ఉంది. ఒక నర్మేట్టలోనే 350మంది రైతులకు రుణమాఫీ కాలేదు. మా నియోజకవర్గంలో రుణమాఫీ అయ్యింది 48 శాతం, కానిది 52 శాతం. మూడు పంటలకు రైతు బంధు ఎగ్గొట్టారు. రేపు ఏ రైతు బంధు ఇస్తున్నారో రేవంత్ తెలపాలని డిమాండ్ చేశారు. పంటల బీమా రెండున్నర ఏళ్లుగా చేయలేదు. నష్టపోయిన రైతులకి ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదు. వడగళ్ల బాధిత రైతులకు నిధులు విడుదల చేయాలి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఏ ఒక్క పనీ సిద్దిపేటకు ఇవ్వలేదు. సిద్దిపేటలో జరుగుతున్న రూ.1071 కోట్ల పనులనూ అర్థాంతరంగా రద్దు చేశారు. ఇప్పటికైనా రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని సూచించారు. మన ప్రాంతంలో సన్‌ఫ్లవర్ కూడా బాగా సాగు చేస్తున్నారని.. దానికి కూడా ఈరోజు కొనుగోలు కేంద్రం ప్రారంభించామని హరీశ్‌రావు తెలిపారు. సన్‌ఫ్లవర్‌కు క్వింటాల్‌కు రూ. 7721 మద్దతు ధర ఉందని.. రైతులు దీన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఆదాయం పొందాలని సూచించారు. సన్‌ఫ్లవర్ తక్కువ కాలంలో పూర్తయ్యే పంట.. దీనివల్ల అధిక ఆదాయంతో పాటు మంచి దిగుబడి కూడా వస్తుందని అన్నారు. పంట మార్పిడికి కూడా ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు. రాబోయే రోజుల్లో దీన్ని ఇంకా ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ యాసంగిలో మన సిద్దిపేట ప్రాంతంలో ఇంత మంచి దిగుబడి వస్తుందంటే, ఈ స్థాయిలో పంటలు పండుతున్నాయంటే దానికి ఏకైక కారణం కాళేశ్వరం ప్రాజెక్టే అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఒకప్పుడు సిద్దిపేట నియోజకవర్గంలో యాసంగి సాగు కేవలం 8 వేల ఎకరాలు మాత్రమే ఉండేది. కానీ ఇవాళ కాళేశ్వరం జలాల పుణ్యమా అని అది పదింతలు పెరిగి ఏకంగా 80 వేల ఎకరాల్లో యాసంగి సాగు జరుగుతోందని తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో రంజాన్ సందడి

**హైదరాబాద్,21 :** దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అల్లాహ్‌ను స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసారు. తెలుగు రాష్ట్రాల్లోనూ రంజాన్ శోభ కనిపించింది. పవిత్ర దినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్, విజయవాడ, వరంగల్, విశాఖ సహా గ్రామగ్రామాన ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. హైదరాబాద్ మీరాలం ఈద్గా వద్ద వేలాదిగా ముస్లింలు ప్రార్థనల్లో పాల్గొన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో వందలాది ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. అలాగే పాతబస్తీ, యనమలకుదురు ప్రాంతాల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థనల్లో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షుబ్లీ, టీడీపీ నేత నాగుల్ మీరా, బీజేపీ నేత సయ్యద్ బాషా, వైసీపీ నేత దేవినేని అవినాశ్ పాల్గొన్నారు. ఇక, హైదరాబాద్ నగరం సైతం రంజాన్ వేడుకలకు సిద్ధమైంది. ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు సిద్ధమవుతున్నారు ముస్లిం సోదరులు. చరిత్రాత్మక మక్కా మసీదులో రంజాన్ వేడుకలు ఇవాళ(శనివారం) ఉదయం 10గంటలకు ప్రారంభంకానున్నాయి. మక్కా మసీదులో భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు చేయనున్నారు. పాతబస్తీలో రద్దీని దృష్టిలో ఉంచుకుని మక్కా మసీదు పరిసరాల్లో వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. మక్కా మసీదులో ప్రత్యేక ఈద్ ప్రార్థనలు, భారీ ఇఫ్తార్ విందుల కోసం పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అలాగే మీరాలం ట్యాంక్ వద్ద ఉన్న ఈద్గాకు పెద్ద సంఖ్యలో ముస్లింలు చేరుకుంటున్నారు. మరికొద్దిసేపట్లో సామూహిక ప్రార్థనలు ప్రారంభం కానున్నాయి. మీరాలం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. లా అండ్ ఆర్డర్, క్విక్ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌లతో భద్రతను ఏర్పాటు చేశారు. రద్దీ నేపథ్యంలో మీరాలం పరిసర ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. ఈనెల 19న నెలవంక కనిపించకపోవడంతో భారతదేశంలో రంజాన్ పండుగను శనివారం జరుపుకుంటున్నారు.

# డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు

**● అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్న అధికారులు**

**రంగారెడ్డి,మార్చి 21 :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు పెంచింది. ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. డ్రగ్ పెడ్లర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అభిషేక్ సింగ్‌ను సిట్ బృందం అదుపులోకి తీసుకుంది. నిందితుల్లో ఒక్కరైన కౌశిక్ రవి ఇచ్చిన సమాచారంతో నాలుగు బృందాలుగా ఏర్పడిన సిట్ ఎట్టకేలకు అతణ్ని పట్టుకుంది. హైదరాబాద్‌లోనే అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకోవడం గమనార్హం. బీఆర్ఎస్ మాజీ



ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ పార్టీకి అభిషేక్ సింగ్ డ్రగ్స్ సప్లై చేశాడు. హైదరాబాద్ క్షఖీఖీ వద్ద అభిషేక్ సింగ్ నుంచి రోహిత్ డ్రైవర్ శరత్ డ్రగ్స్ కొనుగోలు చేశాడు. అనంతరం పార్టీలో నమిత్ శర్మ, రోహిత్ రెడ్డి, రితేశ్‌రెడ్డి, పుట్టా మహేశ్ కుమార్, అర్జున్ రెడ్డి, కౌశిక్ రవి డ్రగ్స్ వినియోగించారు. నమిత్ శర్మ మూడు రకాల డ్రగ్స్ తీసుకున్నట్లు రక్త పరీక్షల్లో బయటపడగా.. పైలట్ రోహిత్ రెడ్డి, రితేశ్ రెడ్డి, అర్జున్ రెడ్డి మద్యంలో కొకైన్ కలుపుకుని తాగినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. ÷ూజాగా, అభిషేక్ సింగ్ పోలీసులకు చిక్కడంతో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అభిషేక్ సింగ్ నుంచి ఇంకా ఎవరెవరూ డ్రగ్స్ కొనుగోలు చేశారు? అనే విషయంపైనా కూపీ లాగుతున్నారు సిట్ అధికారులు. మరోవైపు అతని ఫోన్‌లో కీలక డేటా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అభిషేక్ సింగ్ సెల్ ఫోన్ డేటాను విశ్లేస్తున్నారు సిట్ అధికారులు.

# ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి నేడు సిఎం రేవంత్ ప్రారంభం

**● భారీగా ఏర్పాట్లు చేసిన వ్యవసాయాధికారులు ● రైతుబంధు నిధులను కూడా విడుదల చేయనున్న సిఎం**

**● సిఎం రాకతో నర్మేట్టలో భారీగా బందోబస్తు..ఏర్పాట్లు**

**సిద్దిపేట,మార్చి 21 :** సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద నిర్మించిన ఆధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ప్రారంభం తెలంగాణ వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవబోతోంది. సుమారు రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుకు కొత్త ఊపును ఇవ్వనుంది. మార్చి 22న ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభం కానుంది. అదే రోజు రాష్ట్ర రైతులకు రైతు భరోసా నిధుల విడుదల కూడా జరగనుంది. ఈ రెండు కార్యక్రమాలు ఒకే వేదికపై జరగడం తెలంగాణ రైతాంగానికి శుభసూచకంగా భావించాలి. ఈ సందర్భంగా నర్మెటలో భారీ ఏర్పాట్లు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల, పొన్నం తదితరులు పాల్గొంటారు. పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. రైతులకు దీర్ఘకాలిక ఆదాయం కల్పించే పంటగా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఈ నేపథ్యంలో నర్మెట్టలో అత్యాధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మించారు. సుమారు 62 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ ఆధునిక సాంకేతికతతో రూపొందించారు. ప్రారంభంలో గంటకు 30 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పనిచేసే ఈ మిల్లు భవిష్యత్తులో 120 మెట్రిక్ టన్నుల వరకు విస్తరించేలా రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్టు వేగంగా పూర్తికావడంలో



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. ఆయన తరచుగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని సమీక్షించారు. అదే విధంగా జంగా రాఘవరెడ్డి నాయకత్వంలో ఆయిల్ ఫెడ్ అధికారులు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని రికార్డు సమయంలో పూర్తి చేశారు. ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా మార్చి 20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు రైతు మేళా నిర్వహిస్తున్నారు. ఇందులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, ఆయిల్ పామ్ సాగులోని మెలకువలపై రైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పిస్తున్నారు. రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని నిర్ణయించింది. మొదటి విడతగా నర్మెట్టలో జరిగే కార్యక్రమంలో 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,590 కోట్లు నేరుగా జమ చేయనున్నారు. అనంతరం మరో 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోగా మిగిలిన రైతులకు కూడా నిధులు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తంగా రాష్ట్రంలో 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి సుమారు రూ.9,000 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. రైతులు వ్యవసాయరంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి .. ఆదాయం బాటలో నడవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు మహోత్సవ మేళా కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో నిర్వహిస్తోంది. ఈ మేళాలో వ్యవసాయం, ఉద్యానం, పట్టుపరిశ్రమ, మత్స్యశాఖ, మార్క్‌ఫెడ్, విత్తనాభివృద్ధి సంస్థ, చేనేత జౌళి శాఖలతోపాటు విజయడైరీ, సాగు యంత్రాలతో 150 స్టాళను ఏర్పాటు చేశారు. సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, జనగామ, కరీంనగర్, హనుమకొండ, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, వరంగల్, కామారెడ్డి జిల్లాల నుంచి 50 వేల మందికి పైగా పాల్గొంటున్నట్టు జిల్లా వ్యవసాయ అధికారిణి స్వరూపరాణి తెలిపారు. సోలార్ సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ యాప్ ద్వారా పొలానికి నీరు అందించే పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. 'ఆటోపామ్' సంస్థ వారు ఫోన్‌ను వాడుతూ పంటకు నీరు అందించే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చారు. బిందు సేద్యంలో పంటకు మందులను సైతం పంపవచ్చు. ఒకసారి ఏర్పాటు చేసుకుంటే పదేళ్ల పాటు వినియోగించుకోవచ్చని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆవిష్కరించిన సమీకృత వ్యవసాయ ప్రదర్శన ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఎంతో లాభదాయకం. 2-3 ఎకరాలు భూమి ఉన్న రైతులు ఒకే పంట కాకుండా వరి, కందులు, మొక్కజొన్న, కూరగాయలు, ఆకుకూరలు, పశుగ్రాసం, కోళ్ల పెంపకం, పాడి పరిశ్రమ, చేపలు, గొర్రెలు, మేకల పెంపకం చేపట్టవచ్చు. రోజూ ఆదాయం పొందవచ్చని విద్యార్థిని శివాని తెలిపారు. సంప్రదాయ పంటలను సాగు చేసి నష్టాలు చవిచూసిన రైతులకు అధిక దిడుబడులు సాధించే దిశగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవిష్కరించిన నూతన వంగడాలు ఇవి. వరి రకాలు తెలంగాణ సోనా, కె.యన్.ఎమ్ 1638, కంది డబ్ల్యూఆర్జీ 255, పెసర ఎం.జి.జి. 385, వేరుశనగ జేసీజీ 2141, ఆముదం పీసీఎస్ 262, తెలంగాణ జొన్న, పాలెం రాగి వంటి సంకర జాతి విత్తనాలను ప్రదర్శించారు.

# హర్మూజ్ జలసంధిని తెరవండి

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నాయి. ఈమేరకు యూఏఈ, యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, డెన్మార్క్, బహ్రెయిన్ తదితర దేశాలు సంయుక్త ప్రకటన చేశాయి. గల్ఫ్‌లోని నిరాయుధ వాణిజ్య నౌకలు, చమురు, గ్యాస్ కేంద్రాలు సహా పౌర మౌలిక సదుపాయాలపై ఇటీవల ఇరాన్ జరిపిన దాడులు, హర్మూజ్ జలసంధిని మూసివేయడాన్ని ఖండిస్తున్నాం. సముద్ర చట్టాలకు సంబంధించి ఐరాస ఒప్పందంతో పాటు స్వేచ్ఛాయుత నౌకాయానం అనేది అంతర్జాతీయ చట్టంలో ఓ ప్రాథమిక సూత్రం. ఇరాన్ చర్యలు ప్రపంచంలోని అన్ని ప్రాంతాల ప్రజలపై, ముఖ్యంగా అత్యంత బలహీన వర్గాలపై ప్రభావం పడుతోందని యూఏఈ విదేశాంగ శాఖ ఓ సంయుక్త ప్రకటన విడుదల చేసింది. ఇందులో 22 దేశాలు సంతకాలు చేశాయి.

# తమిళనాడు, కేరళను ఆనుకుని ఉపరిత ఆవర్తనం

**చెన్నై,మార్చి 21 :** మన్నార్ గల్ఫ్ నుంచి దక్షిణ కర్ణాటక అంతర్గత ప్రాంతాలు, తమిళనాడు, పరిసరాల్లో కేరళ ఆనుకొని ఏర్పడిన ఉపరితల ఆవర్తన ద్రోణి కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 24 వరకు ఉరుములు, మెరుపులతో వర్షం కురిసే అవకాశముంది. ఈ మేరకు వాతావరణ కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో... రాష్ట్రంలో తిరుచ్చి, పెరంబలూరు, అరియలూరు జిల్లాల్లోని ఒకటి, రెండు ప్రాంతాల్లో శనివారం భారీ వర్షం కురిసింది. ఈ నెల 24వ తేది వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లోని ఒకటి, రెండు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి భారీవర్షం కురిసే అవకాశముంది. రాజధాని నగరం చెన్నైలో రానున్న 48 గంటల్లో ఆకాశం మేఘావృతంగా ఉంటూ కొన్ని ప్రాంతాల్లో రాత్రి వేళల్లో ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది.

# ఆర్థిక వ్యవస్థపై యుద్ధ ప్రభావం

(మొదటి పేజీ తరువాయి)

పడిపోయింది. త్వరలోనే అది 100 మార్క్‌ను తాకవచ్చు. పారిశ్రామిక ఇంధనం ధరల్లో స్వల్ప పెరుగుదల చోటుచేసుకుంది. ఇవి కేవలం గణాంకాలు కావు. ద్రవ్యోల్బణం పెరగబోతోందనడానికి సంకేతాలు' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. కరెన్సీ పతనం, ధరలు పెరుగుదల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. ఇది సాధారణ పరిస్థితి అని ప్రభుత్వం చెప్పవచ్చు కానీ వాస్తవం అందుకు భిన్నంగా ఉందని, సామాన్యుడి జేబుకు చిల్లుపడుతుందని అన్నారు. సామాన్యుడిపై నాలుగు రకాలుగా ద్రవ్యోల్బణం ప్రభావం పడుతుందని రాహుల్ పేర్కొన్నారు. వస్తువుల ఉత్పత్తి, రవాణా ఖర్చులు పెరుగుతాయని, చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై (ఎంఎస్ఎంఈ) తీవ్ర ప్రభావం పడి అవి కుదేలవు తాయని, ప్రతి వస్తువు ధర పెరిగిపోతుందని, విదేశీ పెట్టుబడులు దేశం నుంచి వేగంగా తరలిపోతాయని, ఇందువల్ల స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి లోనవుతాయని చెప్పారు. త్వరలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికలు జరుగనున్నాయని, అవి పూర్తి కాగానే పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలను ప్రభుత్వం భారీగా పెంచుతుందని రాహుల్ జోస్యం చెప్పారు. కేంద్రంపై నేరుగా విరుచుపడుతూ... ఆర్థిక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే స్పష్టమైన ప్రణాళిక ఏదీ కేంద్రం వద్ద లేదని అన్నారు. 'మోదీ ప్రభుత్వానికి దిశానిర్దేశర కానీ వ్యూహం కానీ లేవు. వారి వద్ద ఒట్టి మాటలే ఉన్నాయి. ప్రభుత్వం ఏమి చెబుతుందనేది కాదు.. సామాన్యుడి పళ్ళెంలో ఏమి మిగిలిందనేదే అసలు ప్రశ్న' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఉద్యోగలు పదవీ విరమణ వయసు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశమైన మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, నారాయణ సానుకూల నిర్ణయం తీసుకున్నారు. వయసు సడలింపు అంశాన్ని గత వైసీపీ ప్రభుత్వం నిరాకరించగా.. కూటమి ప్రభుత్వం మాత్రం సానుకూలంగా స్పందించింది. ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల సొసైటీ పాఠశాలల ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపుపై ఏపీ ఎన్జీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు మేలుచేసే నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతించారు. ఈ మేరకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్, సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు ఉద్యోగులు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమకు మేలు చేసిన కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపిస్తున్నారు. కాగా, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు లేదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు పెద్ద ఫ్రాడ్ అని ఎద్దేవా చేశారు. సీఎం సంతకం చేసిన ÷ల్ ఎందుకు దొరకడం లేదని నిలదీశారు. ఈ ఫైల్ ఢిల్లీ విమాన ప్రయాణంలో పోయిందా..?, ఎఫ్ఎస్ఎల్ అగ్నిప్రమాదంలో కాలిపోయిందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ సర్కార్ ఇంకా ఒక బ్జడెట్ మాత్రమే ప్రవేశపెట్టాల్సి ఉందని.. ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు చట్టమైతే అన్నివర్గాలకు లాభం కలుగుతుందని చెప్పుకొచ్చారు. ప్రజల తరఫున ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడుతున్నామని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఉమ్మడి ఏపీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టిన చరిత్ర అసెంబ్లీకి ఉందని ప్రస్తావించారు.ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. బీజేపీ ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టిందని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును బీజేపీ వ్యతిరేకించినా ఇబ్బంది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం కోటి మోసాలు చేసిందని ధ్వజమెత్తారు. ప్రజల నుంచి ఓట్లు రాబట్టడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీల హామీల అమలు చట్టం ÷ల్‌పై సంతకం చేశారని ఉభయ సభల్లో గత గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తన ప్రసంగంలో చెప్పారని ప్రస్తావించారు.

# జీవన్‌రెడ్డితో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. తన నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదన్నారు. పూర్తి వివరాలు రేపు వెల్లడిస్తానని చెప్పారు. కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్న మాజీ మంత్రి, సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారంతో ఇద్దరు మంత్రులను కాంగ్రెస్ రంగంలోకి దింపింది. పార్టీ వీడకుండా ఉండేందుకు ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ సంప్రదింపులు మొదలుపెట్టారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ.. అసలు కాంగ్రెస్ నాయకులకు అన్యాయం చేయడంపై జీవన్ రెడ్డి కొంతకాలంగా బహిరంగంగానే అసమ్మతి తెలుపు తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కూడా ఆయన అధిష్ఠానాన్ని కోరారు. కానీ హైకమాండ్ పట్టించుకోకపోవడంతో పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో సమావేశానికి రావాలని రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆహ్వానించారు. కానీ మీనాక్షి నటరాజన్‌తో జరగాల్సిన మీటింగ్‌కు జీవన్ రెడ్డి గైర్హాజరయ్యారు. ఈ క్రమంలోనే జీవన్ రెడ్డి ఇంటికి ఉదయం మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెళ్లారు. జీవన్ రెడ్డితో అల్పాహారం చేస్తూ ముచ్చటిస్తున్నారు. కాగా, రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఇవాళ కాంగ్రెస్ పార్టీ లేదని జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సమయంలో మీడియాను లోపలికి అనుమతించకుండా రహస్యంగా చర్చించారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలి- దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి...

**మార్చి 21 దుబ్బాక నియోజకవర్గంప్రజావాణి:**అక్బర్ పేట భూంపల్లి మండలం వ్యవసాయ మార్కెట్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా చెరకు శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ.. రైతులు మక్కలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.రైతులు మొక్కజొన్నలను శుభ్రం చేసి నిర్ణీత తేమ శాతం వచ్చేవరకు ఆరబెట్టాలని రైతులకు సూచించారు. నాణ్యతతో కూడిన మక్కలను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంటాలను వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ బొమ్మెర సంయుక్త శ్రీధర్ గుప్తా,దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, అక్బర్ పేట సర్పంచ్ మండల కుమార్, బేగంపేట సర్పంచ్ అన్నబోయిన చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్లపల్లి బాలగౌడ్,నగరం లక్ష్మి, కడవెరుగు రమేష్, కూతురి సుమలత,



మండల నర్సింలు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు శేరిపల్లి స్వామి, ఎర్రోళ్ల బాలనర్సు, సతీష్, మాజీ ఎంపీటీసీ పాతూరి శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచులు గుండా శంకర్, ప్రతాప్, పేర్కమధు కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు ఎల్లన్న గారి వంశీధర్ రెడ్డి,కాంగ్రెస్



పార్టీ సీనియర్ నాయకులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, బాత్తే వెంకటేశం, భీమ్రావు, సోలిపేట ప్రసాద్ రెడ్డి గార్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# గుల్లకోటలో ముస్లిం సోదరులకు 'రంజాన్ తోఫా' పంపిణీ



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి 21 (ప్రజావాణి):**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో తోఫాలను పంపిణీ చేశారు. శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వయంగా ముస్లిం కుటుంబాలకు కానుకలను అందజేశారు. గ్రామస్తుల సంక్షేమం పట్ల సర్పంచ్ చూపుతున్న చొరవను అభినందిస్తూ, ముస్లిం సోదరులు మల్లేష్ గౌడ్‌ను శాలువాతో ఆత్మీయంగా సన్మానించారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో మెలగడం సంతోషకరమని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ అరిగేల జయమ్మ రవి,గ్రామ కార్యదర్శి మహమ్మద్ హఫీజ్, వార్డ్ సభ్యులు పాలకుర్తి తిరుపతి, బిసగోని అంజలి, తిరుపతి, గోనె సంతోష్ గౌడ్, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు కాలువలను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం...

- కాలువలు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పూర్తవుతాయి.
- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 21:**జలయజ్ఞంలో భాగంగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెట్టిన కాలువలు మళ్ళీ కాంగ్రెస్ హయంలోనే పూర్తయ్యాయని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి బైపాస్ రోడ్డులో గల వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి కింది నుంచి వెళ్లే బస్వాపురం ప్రాజెక్ట్ కాలువను స్థానిక ఎమ్మెల్యే పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి మాత్రమే మన ప్రాంతానికి నీరు వస్తుందని , కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి కాదని స్పష్టం చేశారు. బస్వాపురం ప్రాజెక్టు నుంచి కాలువల నిర్మాణం ద్వారా వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలోనే ప్రారంభ మయ్యాయని,ప్రభుత్వం మారడంతో గత ప్రభుత్వం పట్టించు కోలేదని ఆయన విమర్శించారు. ఈ కాల్వను గత ప్రభుత్వం



పట్టించుకోక పోవడం వల్లనే కాలువల ద్వారా చెరువులకు నీరు అందలేదని అన్నారు. ప్రస్తుతం ఈ కాలువ పూర్తి కావటంతో భువనగిరి ,వలిగొండ మండలాలలో ఉన్న చెరువులు నింపి పంట పొలాలకు నీరు అందించే కార్యక్రమం మొదలైందని అన్నారు. ఏడున్నర కోట్ల ఖర్చుతో కల్వర్టు నిర్మానం పూర్తిచేసి నీరు అందిస్తున్నట్టు తెలిపారు. బస్వాపురం ప్రాజెక్టులో ఇంకా పూర్తిస్థాయి లో నీళ్లు నింపలేదనీ ముంపు గ్రామం బి.ఎన్ తిమ్మాపురం లో ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇంకా కొంత మందికి నష్ట పరిహారం అందలేదని , మరో 50 కోట్లు నిధులు విడుదల చేస్తే బి.ఎన్ తిమ్మాపూర్ గ్రామం ఖాళీ అయ్యి నీళ్లు నింపడానికి అనువుగా ఉంటుందన్నారు. ప్రస్తుతం



బస్వాపురం ప్రాజెక్టు 0.7 టీఎంసీల నీరు నిల్వ సామర్థ్యం ఉందన్నారు. భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి వద్ద కూడా రోడ్డును కటింగ్ చేసి కాల్వ ద్వారా నీరు వెళ్లేలా చేసే కార్యక్రమం చేయబోతున్నట్లు తెలిపారు. మరో పైపు హైలెవల్ కాలువ నిర్మాణం ద్వారా వడపర్తి కత్వాకు నీరు వచ్చేలా భూ సేకరణ మొదలైందని , మరో 6 నుంచి 7 కోట్ల విలువ చేసే భూ సేకరణ పూర్తి అయితే హైలెవల్ కాలువ పూర్తి అయి..వడపర్తి నుంచి బీబీ నగర్ చెరువుకు నీరు అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**మేడిపల్లి మార్చి 21( మన ప్రజావాణి)**రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లిలో రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. మైనారిటీ నాయకులు జావీద్ ఖాన్,జిలాని పాషా ఆధ్వర్యంలో పలువురు ముస్లిం సోదరులు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డిని కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ కో-ఆప్షన్ సభ్యులు నాజియా జావీద్ ఖాన్ నివాసంలో జరిగిన రంజాన్ వేడుకల్లో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలు నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తూ,క్రమశిక్షణతో ప్రార్థనలు నిర్వహిస్తారని చెప్పారు.కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం రంజాన్ ప్రత్యేకత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జమీల్, జహంగీర్,జాఫర్,అలీమ్, పాషా,ఇర్ఫాన్,సలీం తదితరులు పాల్గొన్నారు.






# కిడ్నీ మార్పిడీ చేసుకున్న హేమశ్రీ కుటుంబానికి 80 వేలు సహాయము ...

- పేద కుటుంబాన్ని ఆదుకున్న పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తో పాటు మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ లు

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లా సోంపేట కు చెందిన హేమశ్రీ కు ఇటీవల కిడ్నీ మార్పిడి ఆపరేషన్ జరిగింది.కిడ్నీ ఆపరేషన్ కోసము ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పలాస లోనీ ప్రభుత్వ కిడ్నీ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేయించిన ఘనత ఎమ్మెల్యే గౌతు శిరీష కే దక్కుతుంది.అక్కడితో ఆగిపోకుండా కుంటుంబానికి సహాయం చేయాలని ఆలోచన చేశారు.ఆ నిరుపేద హేమశ్రీ కుటుంబానికి 80 వేలు రూపాయలు అర్థిక సహాయము పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అలాగే మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ లు మానవతావాదంతో ఆర్థిక సాయం చేశారు.ఈ గొప్ప మానవతా దృక్పథాన్ని చాటుకున్న సోంపేట కు చెందిన మల్లా ప్రతాప్, నర్మదా దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు.కష్టాల్లో ఉన్న ఒక బిడ్డను ఆదుకోవడానికి వారు చూపిన ఈ ఉదారత నిజంగా ప్రశంసనీయం.మరియు ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములైన ఎమ్మెల్యే గౌతు శిరీష







మరియు మాజీ మంత్రి గౌతు శ్యామ్ సుందర్ శివాజీ బాధితులకు అండగా నిలబడటం ఆ కుటుంబానికి ఎంతో ధైర్యాన్ని ఇస్తుంది.కిడ్నీ మార్పిడి వంటి ఖరీదైన శస్త్రచికిత్స జరిగిన సమయంలో ఇలాంటి ఆర్థిక సాయం హేమశ్రీ కుటుంబానికి పెద్ద ఊరటని ఎమ్మెల్యే గౌతు శిరిష తెలిపారు80,000 నగదు ఎమ్మెల్యే గౌతు శిరిష, మాజీమంత్రి గౌతు శివాజీ చేతులు మీదుగా హేమశ్రీ కుటుంబ సభ్యులకు అందజేశారు.హేమశ్రీ త్వరగా కోలుకోవాలని, ఆ కుటుంబం మళ్ళీ చిరునవ్వుతో ఉండాలని తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ రంపచోడవరం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ మృతి పార్టీకి తీరని లోటు



**ప్రజావాణి ప్రతినిధి విఆర్ పురం మండలం మార్చి 21ద:**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ వి ఆర్ పురం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు గారి అబ్బాయి రంపచోడవరం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ మృతి చెందటం జరిగింది సిద్ధార్థ గతంలోని తెలుగుదేశం పార్టీ మండల కోఆర్డినేటర్ గా పనిచేసి పార్టీని బలోపేతం చేయటంలో కీలక పాత్ర వహించి మండలంలోని పార్టీకి వారి కుటుంబం ఎన్నో సేవలు చేసినారు పార్టీ కోసంమంచి గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు ముత్యాల సిద్ధార్థ అది గుర్తించిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గంలోని బీసీ సెల్ అధ్యక్షుడు పదవి ఇవ్వడం జరిగింది కానీ సిద్ధార్థ మరణించడం పార్టీకి తీరని లోటని ప్రజలు నాయకులు కార్యకర్తలు దిగ్భంధం గురయ్యారు

# రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి కృషి

- మేడ్చల్ డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్.
- ఘనంగా మేడ్చల్ నియోజకవర్గంలో పవిత్ర రంజాన్ పండుగ వేడుకలు

**మేడిపల్లి మార్చి 21 ( మన ప్రజావాణి)** ముస్లిం మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని మేడ్చల్ డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.బోడుప్పల్ కూతుబ్ షాహీ అలంగిర్ మస్జీద్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, ముస్లిం సోదరులు పరస్పరం అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ నివాసంలో ముస్లిం నాయకులు,మస్జీద్ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ యాకూబ్ ఆధ్వర్యంలో కలుసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రంజాన్ మాసం



ప్రేమ,శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాసాల ద్వారా సహనం,సేవాభావం, దాతృత్వం పెంపొందుతాయని తెలిపారు.తెలంగాణలో అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి పండుగలు జరుపుకోవడం మన సంస్కృతికి నిదర్శనం అని అన్నారు.అలాగే పేద ముస్లింల సంక్షేమం కోసం ప్రభుత్వం రంజాన్ తోఫా, ఇఫ్తార్ విందులు వంటి కార్యక్రమాలు చేపడుతోందని,అన్ని రంగాలలో అభివృద్ధి కోసం కృషి చేస్తుందని



తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మస్జీద్ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ తాజుద్దీన్, మహబూబ్ అలీ,అబ్దుల్ ఖాదర్,మొహమ్మద్ సమి, మీరావళి,హమీద్,అలీ, మొయిన్,అక్బర్,గౌస్, బోలేష్,పాషా,షఫీ, ఉరూజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలి.

- పెద్దపల్లి డిసిపి.రామ్ రెడ్డి.



**కమాన్ పూర్ మన సమగ్ర ప్రజావాణి మార్చి 21:**ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని పెద్దపెల్లి జిల్లా డిసిపి.బి.రామ్ రెడ్డి అన్నారు.శనివారం కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ ఆహ్వానం మేరకు ఆయన ఇంట్లో రంజాన్ వేడుకల్ డీసీపీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి,గోదావరిఖని ఏసిపి మడత రమేష్, గోదావరిఖని టూటౌన్ సీఐ నక్క ప్రసాదరావు,కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ లను పండుగ సందర్భంగా సత్కరించారు.ఈ సందర్భంగా గత నెల రోజులుగా దైవ ప్రార్థనలు, ఉపవాస దీక్షలతో పవిత్ర రంజాన్ లో ముస్లింలు ఉన్నారని అన్నారు.ముస్లిం సోదరులకు రంజాన్ మాసం అతి పవిత్రమైందని ఈ మాసంలో బీదలకు దానధర్మాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. రంజాన్ ముగింపుతో ఆనందం చాలా మధ్య రంజాన్ పండుగ నిర్వహించుకున్న పెద్దపల్లి జిల్లా ముస్లిం సోదరులకు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మతిన్ ఖాన్,ఇజాజ్ ఖాన్,అల్ఫాన్ ఖాన్,షాబాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కుసంగి గ్రామంలో ఘనంగా రంజాన్ వేడుకలు

**టేక్మాల్ మార్చ్ 21 (మన ప్రజావాణి)** టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్- ఉల్-ఫితర్ రంజాన్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఈద్గా లో ప్రత్యేక నమాజ్ నిర్వహించి అల్లాహ్ కు ప్రార్థనలు చేశారు. పవిత్ర రంజాన్ నెల ముగిసిన సందర్భంగా జరుపుకునే ఈద్ పండుగను ముస్లిం సోదరులు, తెల్లవారుజామునే కొత్త బట్టలు ధరించి ఆనందోత్సాహాలతో పండగను జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ పాల్గొని ముస్లిం సోదరులకు ప్రతి ఒక్కరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ రంజాన్ వేడుకలలో గ్రామ ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు ముస్లిం మత పెద్దలు సోదరులు తదితరులు పాల్గొన్నారు



# ఆదివరాహస్వామి ఆలయానికి లక్ష రూపాయల విరాళం



**కమాన్‌పూర్,మన సమగ్ర ప్రజావాణి మార్చి 21** :కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు ఆదివరాహస్వామి ఆలయ అభివృద్ధి కోసం భక్తుల నుంచి విరాళాలు అందుతున్నాయి. ఈ క్రమంలో కరీంనగర్ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన గుజ్జ నివేదిత సుధాకర్ రావు దంపతులు ఒక లక్ష 16 రూపాయలను ఆలయ అభివృద్ధి నిమిత్తం విరాళంగా అందజేశారు. శుక్రవారం ఆలయాన్ని దర్శించుకున్న వారి కుటుంబం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం విరాళాన్ని కమాన్‌పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ చేతికి అందజేశారు.ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం పట్ల దాతలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ..గుజ్జ నివేదిత సుధాకర్ రావు దంపతులు చూపిన సేవాభావం అభినందనీయం అని పేర్కొన్నారు.ఆలయ అభివృద్ధి సామూహిక బాధ్యతగా ప్రతి భక్తుడు భావించాలని,ఇలాంటి దాతల సహకారంతోనే ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లగలమని తెలిపారు. ఇకమీదట కూడా భక్తులు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని,ఆలయానికి అవసరమైన సదుపాయాల విస్తరణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 21:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట , ఆలేరు పట్టణాలలో నిర్వహించిన రంజాన్ పర్వదిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రార్థనలు నిర్వహించి , వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ సమాజం లో సౌభ్రాతృత్వం , ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ , అన్ని మతాల ప్రజలు కలిసి శాంతి , సామ రస్యంతో జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక ప్రజా ప్రతి నిధులు , మతపెద్దలు , పార్టీ నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లిలో సైడ్ డ్రైనేజీ పనుల ప్రారంభం



**చెన్నారావుపేట మార్చి 21 (ప్రజావాణి)** :రానున్న వర్షాకాలంలో గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు శనివారం ప్రారంభమ య్యాయి. గతంలో వర్షాకాలంలో రోడ్లపై నిలిచిన నీటితో ప్రజలు, వాహనదారులు పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, గ్రామంలో అత్యవసరమైన చోట్ల శాశ్వత ప్రాతిపదికన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయతీ ప్రతినిధులు వెల్లడించారు. ఈ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి నాణ్యతతో అందుబాటులోకి తెస్తామని వారు స్పష్టం చేశారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలపాక అనితమొగిలి, ఉప సర్పంచ్ మంతుర్తి అన్వేష్, స్థానిక నాయకులు కొల్లూరి మల్లయ్య, కుక్కల మమతసంభారాజు, అనిల్, బిక్షపతి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్ అందని ద్రాక్ష

- ఏఐఎఫ్ డీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్.




**చెన్నారావుపేట మార్చి 21 (ప్రజావాణి)** :రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేస్తోందని, ప్రవేశపెట్టిన బడ్జెట్ విద్యా సంస్థల సమస్యలను తీర్చడంలో విఫలమైందని ఏఐఎఫ్‌డీఎస్ అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన ఏఐఎఫ్‌డీఎస్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యా సంస్థలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, హాస్టళ్లు మరియు యూనివర్సిటీలు మౌలిక సదుపాయాల కొరతతో, సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొత్తం 3,24,234 కోట్ల బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించింది కేవలం 26,674 కోట్లు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విద్యారంగానికి కేవలం 8.22% నిధులు మాత్రమే కేటాయించారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో (2025-26) 7.6% ఉండగా, ఈ ఏడాది కేవలం 0.6% మాత్రమే పెంచి, విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు తన ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని గొప్పగా హామీ ఇచ్చిందని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఆ హామీని గాలికి వదిలేసి విద్యార్థులకు, విద్యారంగానికి వెన్నుపోటు పొడిచిందని రమేష్ ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, విద్యా సంస్థల్లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# సౌభ్రాతృత్వానికి ప్రతీక రంజాన్

- అమీనాబాద్ మదీనా మసీదులో ఘనంగా రంజాన్ వేడుకలు.
- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న.



**చెన్నారావుపేట మార్చి 21 (ప్రజావాణి)** :చెన్నారావుపేట మండలం అమీనాబాద్‌లోని మదీనా మసీదు రంజాన్ పండుగ సందర్భంగా సోదరభావంతో కళకళలాడింది. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా బాల్నే వెంకన్న మాట్లాడుతూ...రంజాన్ పండుగ త్యాగానికి, దయకు మరియు శాంతికి నిదర్శనం. మతాలు వేరైనా మానవత్వం ఒక్కటేనని చాటిచెప్పేలా మనమంతా కలిసిమెలిసి పండుగలను జరుపుకోవడం అభినందనీయం అని పేర్కొన్నారు. సమాజంలో మత సామరస్యం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.మసీదు ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకల్లో ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరూ ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పార్టీ శ్రేణులు స్థానిక ప్రజల రాకతో మసీదు పరిసరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సునీత, కదారి సాయిలు, సొసైటీ మాజీ చైర్మన్ మురహరి రవి, ముర్సు శ్రీకాంత్, మార్కెట్ డైరెక్టర్ చీరా అశోక్, మాజీ సొసైటీ డైరెక్టర్ ముస్కు ఐలయ్య, ఎనిమిదో వార్డ్ మెంబర్ సంధ్య,మసీదు అధ్యక్షుడు షేక్ ఇమామ్, ఉపాధ్యక్షుడు షేక్ నబీ, కమిటీ సభ్యులు సయ్యద్ అహ్మద్, సయ్యద్ షేక్ దస్తగిరి, షేక్ అన్వర్, యూసఫ్, అల్లావల్లి, లాలూ, కరీం, యాకూబ్, నూరుల్లా పాషా, పెద్ద కరీం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

- పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలి.
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీరాముల సంజన.






**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి** :రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల పట్టణంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిన్న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రతులను దగ్ధం చేస్తూ, బడ్జెట్ పూర్తిగా విద్యా వ్యతిరేకమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీరాముల సంజన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో విద్యార్థులకు సకాలంలో స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ప్రస్తుతం వాటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు. మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను మరిచిపోయిందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే సుమారు రూ.9,000 కోట్లకు పైగా బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ, అసెంబ్లీ సమావేశాల్లో వాటిపై ఎలాంటి చర్చ జరగలేదని తెలిపారు. అందువల్ల రాష్ట్ర బడ్జెట్‌ను తక్షణమే సవరించి విద్యారంగానికి కనీసం 30శాతం నిధులు కేటాయించాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేవతి, శ్రావ్య, శరణ్య, విక్రమ్, మనోజ్, సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

# చౌడేపల్లిలో వాసవి, వనిత క్లబ్ జిల్లా గవర్నర్ అధికారిక పర్యటన



**మన ప్రజావాణి చౌడేపల్లి, మార్చి 21:**చౌడేపల్లిలో వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ అధికారిక పర్యటన ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా చౌడేపల్లి వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్‌కు చెందిన అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, సభ్యులతో జిల్లా గవర్నర్ బొగరపు వెంకట సురేష్ సమావేశమయ్యారు. సమావేశంలో భాగంగా క్లబ్బులు ఈ ఏడాది చేపట్టిన సేవా కార్యక్రమాలు, భవిష్యత్తులో చేయాల్సిన సేవలు, క్లబ్బుల ప్రస్తుత స్థితిగతులపై గవర్నర్ వివరాలు తెలుసుకున్నారు. సభ్యులకు సేవా కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఇదే సందర్భంలో వాసవి లీడర్షిప్ ట్రైనింగ్ కార్యక్రమం ఈ నెల 29వ తేదీ ఆదివారం ఒంగోల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే సభ్యుల పేర్లు ముందస్తుగా నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు నరేంద్ర, నాగేంద్ర, కోశాధికారి అరవింద్, జోన్ చైర్మన్ ఉష, రీజన్ చైర్మన్ కృష్ణమూర్తి, రీజన్ కార్యదర్శి గోవర్ధన్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అదనపు కోశాధికారి ఇస్సా నాగలక్ష్మి, గౌరవాధ్యక్షులు రామ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే చౌడేపల్లి వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు శ్రీనాథ్ రంగవల్లి, కార్యదర్శి నాగలక్ష్మి, కోశాధికారి అమర్నాథ్‌తో పాటు క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

- రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఆహ్వానం







**జమ్మికుంట మార్చి 21 (ప్రజావాణి):**అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పోస్టర్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి అలాగే హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడిత ల ప్రణవ్ అన్న కి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది మంత్రులకు శాలువాతో సన్మానం చేసి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మెమొంటోను ఆలయ చైర్మన్ రామారావు అందజేయడం జరిగింది. శ్రీరామనవమికి కరీంనగర్ ఇన్చార్జి మంత్రి ని అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ ని రావాల్సిందిగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్ ధర్మకర్తలు పరమేష్, నారాయణరెడ్డి, రాజేందర్,మల్లేష్, రామ్ రెడ్డి, నగేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# దోచుకునేందుకు దాచుకునేందుకే బడ్జెట్...

- భువనగిరి బిఆర్ఎస్ నాయకులు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 21:**నిన్నటి రోజున రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశం పైన శనివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బిసి , ఎస్సీ , మైనార్టీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చి ఆరు గ్యారెంటీలకు కానీ బీసీ , ఎస్సీలకు ప్రత్యేక సబ్ ప్లాన్లు ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చి నేటి వరకు ఒక్క రూపాయి నిధులు విడుదల చేయలేదని , అధికారంలోకి రావడానికి మాత్రమే అనేక తప్పుడు హామీలు ఇచ్చారని, ఇంకా కూడా ఇస్తున్నారని విమర్శించారు. ప్రతి కుల వృత్తులకు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రత్యేకంగా నిధులను కేటాయించే వారనీ , నేడు ఏ ఒక్క సామాజిక వర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించక పోవడం చాలా బాధాకరం అని , గొర్రెల పెంపకం దారులకు , చేపల పెంపకం దారులకు 2 లక్షల రూపాయల నిధులు ఇస్తానని , దళిత బంధు ప్రతి ఒక్క దళితులకు 12 లక్షలు, బీసీ బందు ప్రతి ఒక్కరికి ఇస్తానని , రైతుబంధు ప్రతి మూడు సంవత్సరాల కోకసారి ఇస్తానని , పెన్షన్లు 4000 ఇస్తానని , మహిళలకు 2500 , ప్రతి ఆడపిల్ల పెళ్ళికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం...ఇలా అనేక మాయమాటలు చెప్పి నిన్నటి బడ్జెట్లో ఏ ఒక్క పథకానికి ప్రత్యేక నిధులు పొందుపరచ నందుకు రానున్న రోజులలో ప్రజల కోసం బిఆర్ఎస్ పార్టీ తరపున అనేక పోరాటాలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ , మాజీ మున్సిపల్ చైర్మన్ , మాజీ జెడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య , మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీ నారాయణ గౌడ్ , బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ , బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ నాయకులు ఇట్టబోయిన గోపాల్ , కౌన్సిలర్లు నాకోటి నగేష్ , చీమల రాజు , ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నర్సింగరావు నాయకులు తాడూరి బిక్షపతి , ఇక్బాల్ చౌదరి , కాజం , అంజద్ , సూరిపంగా సుభాష్ , గుజ్జ పవన్ , డొప్ప వెంకటేష్ , బచ్చు వెంకటేష్ , సైదులు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దాన గ్రామాల్లో వంట గ్యాస్ మంటలు ?

- కుటుంబానికి 45 రోజులకు ఒక సిలిండ్ ఇస్తే ఎలా?
- కట్టెలు పొయ్యిలకు వంట చెరుకు తో వంటలకు పొయ్యిలు లేవు ..
- ధరలు పెంచేశారు .. సరఫరా తగ్గించారు ..
- బ్లాక్ మార్కెట్ లో వంట గ్యాస్ అమ్మకాలు ..
- ఇంటి గ్యాస్ సిలిండర్లను పక్కదారి పడుతున్నాయి.
- యుద్ధము వల్ల ఏజెన్సీలు కు లాభాల ఆర్థిక దోపిడి?
- అధికారులు మౌనం ఎందకో ?
- నిజాలు విని యోగదారులకు తెలపండి .




**పలాస ప్రజావాణి ప్రతినిధి:** ఉద్దాన గ్రామాల్లో వంట చేసే వారు కట్టెలు పొయ్యిలు వాడొద్దని చెప్పిన ప్రభుత్వాలు చెప్పిన మాట నమ్మి వంట పొయ్యిలు ఇక్కడ ప్రజలు మూసేసారు. చాలా గ్రామాల్లో వంట వండే కట్టెల పొయ్యిలు లేని గృహాలు నిర్మించారు. అయితే యుద్ధము రాకముందే వంటగ్యాస్ ధర పెంచారు. బండకు 60 రూపాయలు వరకు గ్యాస్ సిలిండర్ ధర పై పెంచారు. ప్రతీ వారానికి ఒకసారి గ్యాస్ సిలిండర్ గ్రామాలు సరఫరా చేసే ఏజెన్సీలు కోసం ఆ వారాల్లో వినియోగదారులు రోడ్లపై వేచి చూసే పరిస్థితి నెలకొంది. 45 రోజులకు ఒక సిలిండ్ ఇస్తే ఎలా ఉంటుందో పాలకులకు తెలియాలి అని వినియోగ దారులు ఆరోపించారు. గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకునే వారికి కూడా ఇక్కడ అందని పరిస్థితి ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం. ఉద్దానములో హెచ్ పి అలాగే భారత గ్యాప్ ఏజెన్సీలు గ్యాస్ సిలిండర్ సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం. ముందే ఇళ్లకు సరఫరా చేయని గ్యాస్ ఏజెన్సీలు ఇప్పుడు యుద్ధం పేరుతో రోడ్లు కూడలి వద్దకు కాళీ గ్యాస్ సిలిండర్ పట్టుకొని గంటలు కొద్ది సేపు ఉన్న అందని గ్యాస్ సిలిండర్ తో ఇబ్బంది పడుతున్నారు వినియోగదారులు. కొంతమంది డీలర్లు కృత్రిమ కొరతను సృష్టించి, సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. నిల్వల సమస్య: రాష్ట్రంలో కేవలం 3-4 రోజులకు సరిపడా నిల్వలు మాత్రమే ఉన్నాయని, సరఫరా వ్యవస్థ సక్రమంగా లేదని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ స్పందన: పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గ్యాస్ సరఫరా ఇబ్బందులపై సమీక్ష నిర్వహిస్తున్నారు, సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాస్ సరఫరాలో అంతరాయం, ధరల పెంపుతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు, సకాలంలో సిలిండర్లు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఉద్దాన గ్రామాల్లో వంట గ్యాస్ సరఫరా చేయడం లో ఉన్న లోపాలను ఇక్కడ అధికారులు జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలని గ్యాస్ వినియోగదారులు కోరుతున్నారు.




# రాజనాలబండపై సత్యప్రమాణాలు





**మన ప్రజావాణి చౌడేపల్లి మర్చి 21:** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలోని సత్యప్రమాణాలకు పేరుగాంచిన రాజనాలబండపై శనివారం భక్తుల రద్దీతో సత్యప్రమాణాలు జోరుగా కొనసాగాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి బండపై ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి,లక్ష్మీ నరసింహ స్వాములను దర్శించు కున్నారు. భక్తుల్లో కొందరు సత్యప్రమాణాలు చేయగా, మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు. ఇదిలా ఉండగా, చిత్తూరు జిల్లాకు చెందిన ఒక దంపతులు తమ ఇంట్లో 13 గ్రాముల బంగారం చోరీకి గురవడంతో స్వామివారి సన్నిధికి రావాలని నిర్ణయించుకున్నారు. అయితే శనివారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తులు వారి ఇంటి కాంపౌండ్‌లో ఆ బంగారాన్ని వేసి వెళ్లినట్లు వారు తెలిపారు. అనంతరం వారు ఆ బంగారాన్ని స్వామివారి చెంత ఉంచి పూజలు నిర్వహించి తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఇక ఆలయ అభివృద్ధి విషయానికి వస్తే, అభివృద్ధి పనులకు సమాధి అడ్డుగా ఉందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు పేర్కొనడంతో పాపులమ్మ వారసులు సమాధిని తొలగించేందుకు ముందుకు వచ్చారు. సమాధి తొలగించిన అనంతరం ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని వారు అధికారులను కోరారు. రాజనాలబండపై కొనసాగుతున్న ఈ సత్యప్రమాణాలు భక్తుల్లో విశేష విశ్వాసాన్ని కలిగిస్తున్నాయి.

# అన్నమయ్య జిల్లాలో గ్యాస్ కొరత లేదు: జేసీ శివ్ నారాయణ శర్మ

**మన ప్రజావాణి మదనపల్లి మర్చి 21:**
అన్నమయ్య జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ స్పష్టం చేశారు. శనివారం మదనపల్లి కలెక్టరేట్‌లో గ్యాస్ ఏజెన్సీలు, డిస్ట్రిబ్యూటర్లతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు.
జిల్లాలోని 31 గ్యాస్ ఏజెన్సీలపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోందని, జిల్లా మరియు డివిజనల్ స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి ప్రజల ఫిర్యాదులకు తక్షణ స్పందన అందిస్తున్నామని తెలిపారు. గ్యాస్ సరఫరాపై సోషల్ మీడియాలో వస్తున్న అపోహలను నమ్మవద్దని సూచించారు. పట్టణాల్లో 25 రోజులు, గ్రామాల్లో 45 రోజుల గడువులోనే బుకింగ్ చేసుకోవాలని, అవసరానికి మించి సిలిండర్లు నిల్వ చేయవద్దని హెచ్చరించారు. గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
కంట్రోల్ రూమ్ ఌ సంప్రదించవలసిన నంబర్లు:
జిల్లా కంట్రోల్ రూమ్: 08571-293001
మదనపల్లి డివిజన్:



సి. సుబ్బయ్య -- 9705302401
వి. నాగేశ్వరరావు -- 9440796741
డి. వెంకటేష్ -- 9059288299
రాయచోటి డివిజన్:
కె. వెంకటరెడ్డి -- 8500379887



మహమ్మద్ అబ్దుల్ జహీర్ -- 9121100561
వి. రామరాజు -- 6303176529
పీలేరు డివిజన్:
కె. విజయ్ కుమార్ -- 8522881068
ఎస్. రహీమ్ -- 9573317367
మోహన్ రాజు -- 9030453371
గ్యాస్ సరఫరా సాధారణంగా కొనసాగుతోందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జేసీ తెలిపారు.

# సామాజిక ఐక్యతకు ప్రతీకగా రంజాన్ వేడుకలు

- నెక్కొండ సిఐ శ్రీనివాస్, చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి.

**చెన్నారావుపేట మార్చి 21 (ప్రజావాణి) :** రంజాన్ పండుగను పురస్కరించుకుని చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో నిర్వహించిన నమాజ్ కార్యక్రమం మత సామరస్యానికి, సామాజిక ఐక్యతకు వేదికగా నిలిచింది. ఈ వేడుకల్లో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రాజేష్ రెడ్డి తమ పోలీసు సిబ్బందితో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం, వారితో కలిసి వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మొహమ్మద్ రఫీ, సలీం, యాకుబ్ పాషా, సుభాన్, నిజాముద్దీన్, యాసీన్, రియాజ్, సైఫుల్లా, రఫీ, సాబీర్, సాధిక్, అజీమ్ తదితరులతో పాటు పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.







# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దొంతి



**చెన్నారావుపేట మార్చి 21 (ప్రజావాణి) :** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని అమీనాబాద్‌లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు పండుగ వేడుకల్లో పాల్గొన్న ఆయన, ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. రంజాన్ ఉపవాస దీక్షలు, ప్రార్థనలు మనసును పవిత్రం చేసి, మంచి మార్గంలో నడవడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. అల్లాహ్ ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గాల వద్ద ముస్లింలతో ఎమ్మెల్యే అలాయి బలాయి...

- లౌకిక వాదానికి మత సామరస్యానికి రంజాన్ ప్రతీక.
- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 21:** ముస్లింలు పవిత్ర మాసంలో జరుపుకునే రంజాన్ పండుగ లౌకికవాదానికి , మత సామ రస్యానికి ప్రతీక అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రోజు ఈద్-ఉల్ -ఫితర్ రంజాన్ సందర్భంగా ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ముస్లిం సోదరులను కలిసి అలయ్ బలయ్ తీసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మత సామ రస్యంతోనే హిందు , ముస్లింలలో పరస్పర శాంతి , సహనం , సౌభ్రాతృత్వం , ప్రేమ అభిమానాలను వెల్లి విరుస్తున్నాయన్నారు. ఇందుకు రంజాన్ పండుగ దోహద పడుతుందని ఆయన పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు క్రమ శిక్షణతో చేసే ప్రార్థనలు , దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు ఈ పండుగతో ప్రతి ఇంటా ఆనందోత్సాహాలు వెల్లి విరియాలని , అల్లా కరుణా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తీ , మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# రంజాన్ సందర్భంగా చిన్నారులతో ఎస్సై నాగన్న

- ఐక్యతకు ప్రతీకగా మధుర క్షణాలు

**దేవరకద్ర :** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా దేవరకద్ర ఎస్సై నాగన్న స్థానిక ఈద్గా వద్ద చిన్నారులతో కలిసి స్నేహపూర్వకంగా గడిపారు. పండుగలో భాగంగా అక్కడికి వచ్చిన చిన్నారులతో కలిసి ఫోటో దిగుతూ, వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోతున్న చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనగా, ఎస్సై నాగన్న వారితో మాట్లాడి ఆప్యాయతను వ్యక్తం చేశారు. పోలీసు అధికారి ఇలా ప్రజలతో, ముఖ్యంగా చిన్నారులతో కలిసిమెలిసి ఉండడం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎస్సై నాగన్న మాట్లాడుతూ, రంజాన్ పండుగ శాంతి, సహనం, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో అందరూ కలిసిమెలిసి సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.



# బోడుప్పల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విశిష్ట సేవలకు ఉగాది పురస్కారాలు

- ఏడుగురు ఉత్తమ పౌరులకు ఉగాది పురస్కారాలు

**మేడిపల్లి మార్చ్ 21( మన ప్రజావాణి)** బోడుప్పల్ వాసవి క్లబ్ తెలుగు నూతన సంవత్సరం శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కరించుకొని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఏడుగురు కీ విశిష్ట సేవలు వివిధ రంగాల్లో సేవలు చేసినందుకు విశిష్ట అతిథులను సన్మానము, ఉగాది పురస్కారాలు అందజేశారు. కొండ ధనపాల్ ఏ ఫ్రీడమ్ ఫైటర్ బెస్ట్ డిస్ట్రిక్ట్ హెడ్మాస్టర్ విహెచ్పి సెక్రెటరీ నిజామాబాద్ డిస్ట్రిక్ట్.. అయోధ్య ఉద్యమ సమయంలో 30 గ్రామాల బాధ్యతలు విశిష్ట సేవలో ఈ పురస్కారం అందించడం జరిగింది, బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహ్మారెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్. రాజకీయ రంగంలో విశిష్ట సేవలకు గాను పురస్కారం అందించి వారి కృషి నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. జూలూరు రామకృష్ణ స్పాంటేనియస్ పోయెట్ కొటేషన్ చక్రవర్తి ఫాస్ట్ ప్రెసిడెంట్ ఆఫ్ వాసవి క్లబ్ కొత్తపేట,ఆసు కవిత్వంలో విశిష్ట సేవలకు గాను పురస్కారం ప్రధానం చేయబడింది. జూలూరు గోపికృష్ణ కొటేషన్ చక్రవర్తి ఫాస్ట్ జోన్ చైర్మన్ విసిఐ డిస్ట్రిక్ట్ వి 102ఏ,ఆసు కవిత్వంలో విశిష్ట సేవలు గాను పురస్కారం ప్రదానం చేశారు. ఉమా కార్తీక
ఆర్జె ఇన్స్పిరేషన్ హాండ్స్ ఫౌండర్ అండ్ చైర్పర్సన్ ...
ఒంటరి మహిళల అభ్యున్నత కోసం విశిష్ట సేవలకు గాను పురస్కారం ప్రదానం అందించారు. మడిపడికే రాజు ఫౌండర్ ఆఫ్ వి బి జి ఎం ఎం ఫౌండర్ అండ్ చైర్మన్ వాసవి గోల్డెన్ డైమండ్స్ చైర్పర్సన్ వాసవి వెంచర్స్ చైర్మన్ ఫౌండర్ అండ్ చైర్మన్ ఆఫ్ వైశా ఎచీవర్స్ అవార్డ్స్... వ్యాపారంగంలో విశిష్ట సేవను పురస్కారం ప్రధానం చేయబడింది వారి కృషి నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాము. డాక్టర్ సిద్ధి స్వాతి హెల్పింగ్ హాండ్స్ సేవా ఫౌండేషన్,ఫౌండర్ అండ్ చైర్పర్సన్ ఐవిఎఫ్ స్టేట్ పిఆర్ఓ, సేవా రంగంలో విశిష్ట సేవలకు గాను ఈ పురస్కారం ప్రధానం చేయబడింది వారి కృషి నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాము. పైన పేర్కొన్న అతిథులందరికీ ఉగాది పరిష్కారాలు అందించడం వారిని సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు,వాసవి క్లబ్ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని కోరారు. ఆ వాసవి మాత ఆశీస్సులు మీ అందరి కుటుంబాలపై ఉండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధి రాజేందర్,పసుపు నూరి శ్రీనివాస్ గుప్తా,పల్లా నరేంద్రమోహన్ గుప్తా,గుండా రామ సతీష్,పట్కరి రాజేష్,అప్పన్న సుబ్రహ్మణ్యం,మంతన్ గౌడ్ రాజేష్,గంజి శ్రీనివాస్, వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఉగాది పండుగ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ చేసిన ఆరో వార్డు కౌన్సిలర్ పోతర వేణి శ్రీలత క్రాంతి.



**బోయిని పేట. మన ప్రజావాణి** నూతన సంవత్సరం పండగ పురస్కరించుకొని మంతిని మునిసిపాలిటీ పారిశుద్ధ కార్మికులకు మరియు వారి కుటుంబాలకు చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కౌన్సిలర్ శ్రీలత క్రాంతి గారు మాట్లాడుతూ ప్రతి ఉగాది పండుగ సందర్భంగా ఏదో ఒక సేవా కార్యక్రమం చేపడతాం దానిలో భాగంగా ఈ సంవత్సరం బోయినపేట అభివృద్ధికి తన వంతుగా సహకరిస్తున్న మంతని మునిసిపల్ పారిశుద్ధ కార్మికులను గౌరవించుకొని వారికి చీరల పంపిణీ చేయడం ఆనందంగా ఉందని శ్రీలత క్రాంతి అన్నారు

ఆదివారం, మార్చి 22, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# మణుగూరు నూతన పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సి.ఎస్.ఆర్ కమిటీ

- కౌన్సిలింగ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 50 లక్షల మంజూరు



**ప్రజావాణి ప్రతినిధిపినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 22:**మణుగూరులో నిర్మాణంలో ఉన్న నూతన పోలీస్ స్టేషన్‌ను సి.ఎస్.ఆర్ (జూ=) కమిటీ సభ్యులు సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భనలో డి.ఎస్.పి రవీందర్ రెడ్డి, సీఐ నాగబాబు పాల్గొని కమిటీకి వివరాలు అందించారు.ఈ సందర్భంగా నూతన పోలీస్ స్టేషన్‌లో ప్రజల సేవల మెరుగుదల కోసం కౌన్సిలింగ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా ?50 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.ఏరియా జీఎం రామచందర్ ఆదేశాల మేరకు కమిటీ సభ్యులు స్టేషన్ నిర్మాణ పనులను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన సౌకర్యాలపై అధికారులతో చర్చించారు ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టి జీఎం శ్రీనివాస్ చారి, డీజీఎం రమేష్, సింగరేణి సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీదేవి జాతర.ఆదివాసీ సాంప్రదాయాలతో రెండో రోజు వేడుకలు



**ప్రజావాణి ప్రతినిధిపినపాక నియోజక వర్గం ఫిబ్రవరి 22:**గుండాల మండలం జోగ వంశీయుల ఇలవేల్పు శ్రీ లక్ష్మీదేవి జాతర ముత్తాపురం పంచాయతీ పరిధిలోని తూరుబాక గ్రామంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. రెండవ రోజు శనివారం దేవతామూర్తుల ఊరేగింపు, గంగా స్నానం, దేవత నాట్య ప్రదర్శన కార్యక్రమాలు ఆదివాసీ సాంప్రదాయాల నడుమ ఘనంగా నిర్వహించారు. నేడు ఆదివారం భక్తులు మొక్కులు చెల్లింపు కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై లక్ష్మీదేవి కృపను పొందాలని జాతర నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహకులు జోగభద్రయ్య, జోగ పోతయ్య, జోగకృష్ణ, జోగా రాంబాబు, దమ్మయ్య, పోతయ్య, రమేష్, మల్లేష్, నాగేశ్వరరావు, నరసింహారావు, ప్రభాకర్, బాబు, ఎదలపల్లి కృష్ణ, ముత్తాపురం సర్పంచ్ కల్తి రాధా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో రంజాన్ కానుకలు





**ప్రజావాణి దేవరకద్ర :** వెంకటాయపల్లి గ్రామంలో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని గ్రామంలోని ముస్లిం మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ రామాంజనేయులు స్వంత ఖర్చుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ రంజాన్ పండుగ ఐక్యత, సౌహార్దానికి ప్రతీక అని పేర్కొన్నారు. ముస్లిం సోదరీమణులకు చీరలు అందజేయడం ద్వారా పండుగ ఆనందాన్ని పంచుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోహన్, వార్డు సభ్యులు, గ్రామ మహిళలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఎస్ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బస్సుల విధానములో మార్పు రావాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి.
- బూడిద గణేష్.



**మంథని. మన ప్రజావాణి.** స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ మంథని డిపో కమిటీ చేపట్టిన విద్యుత్ బస్సులను ఆర్టీసీలకే ఇవ్వాలి ఆర్టీసీలకు డబ్బులు చెల్లించాలి అన్న అంశంపై సంతకాల సేకరణ కార్యక్రమం భాగంగా మంథని డివిజన్ కి చెందిన వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం విద్యార్థి మేధావులు మరియు అన్ని సంఘాల వారు హాజరై ఫ్లెక్సీ పై సంతకాల సేకరణ చేసి ఈ కార్యక్రమానికి వారి యొక్క పూర్తి మద్దతు తెలియజేశారు కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడి ద గణేష్ మాట్లాడుతూ విద్యుత్ బస్సులను ప్రైవేటు కంపెనీల కు కాకుండా ఆర్టీసీకి కొనుగోలు చేసే విధానాన్ని మోటారు పై వెహికల్ చట్టంలో మార్పులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చే సబ్సిడీలను ఆర్టీసీకి ఇవ్వాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ల సందీప్ గొరింతల సురేష్ మంథని లింగయ్య రవి ఆంజనేయులు పాల్గొన్నారు

# మధిర లో కోల్డ్ స్టోరేజ్ లో అగ్ని ప్రమాదం



**మధిర మన సమగ్ర ప్రజావాణి మార్చ్21:**మధిర లో గతం లో దెందుకూరు రోడ్డు లో కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదం జరగడం ఇన్సూరెన్స్ కంపెనీ వారు వచ్చి రైతులకు కోల్డ్ స్టోరి యాజ మాన్యానికి బ్యాంకులకు చెల్లింపు చేయడం జరిగింది గత సంవత్సరం వర్షాకాలంలో కోల్డ్ స్టోరేజ్ లో నీరు వచ్చాయని మిరపకాయలు తడిసిపోయాయని రైతులకు నష్టం కలగ కూడదని కోల్డ్ స్టోరేజ్ ల యాజమాన్యం ఇన్సూరెన్స్ కంపెనీ నుండి సుమారు 6 కోట్ల రూపాయలు వరకు రైతుల పేరున తీసుకున్నట్లుగా సమాచారం.ఈ రోజు జరుగుతున్న అగ్ని ప్రమాదం లో నష్టపోతున్న రైతులు ఎవరు బ్యాంకు లోన్లు ఎంత ఉన్నాయి. కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం స్వంత గా ఖరీదు చేసి నిల్వ ఉన్న సరుకు ఎంత అనే విషం తెలియ వలసింది కోల్డ్ స్టోరేజ్ కి అసలు ఇన్సూరెన్స్ ఉన్నదా రెన్యువల్ చేశారా ఎంత మొత్తానికి ఇన్సూరెన్స్ జరిగి ఉన్నది ఫైర్ సేఫ్టీ ప్రామాణికం ప్రకారం గా నిర్మాణం జరిగిందా అనే విషయాన్ని కూడా ఇన్సూరెన్స్ కంపెనీ పరిశీలిస్తుంది అసలు ప్రమాదాన్ని గల కారణాలు ఏమిటి ఏది ఏమైనప్పటికీ రైతులకు నష్టం లేకుండా యాజమాన్యం పూర్తిస్థాయిలో పరిహారం అందించాల్సిన అవసరం ఉన్నది.

# ఘనంగా వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**నాగార్జున సాగర్//ప్రజావాణి//మార్చి 21::**మండల కేంద్రంలోని శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 9వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ చైర్మన్ జాల పెద్ద సత్తయ్య ఆధ్వర్యంలో శనివారం స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. టిటిడి దేవస్థాన వేదాగమ పండితులు వేదాక్షర సరస్వతి, వేదాగమ సార్వభౌమ బ్రహ్మశ్రీ అల్లవరపు సుబ్రమణ్య దీక్షితావధాని, ఆలయ అర్చకులు వట్టికోట శ్రీనివాస శర్మ, మోపోజు కిరణ్ కుమారాచార్యుల ఆధ్వర్యంలో మేళతాళాలు, భాజా భజం త్రీల మధ్య శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణోత్సవానికి మండల కేంద్రంతోపాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం గ్రామ పురవీధుల్లో స్వామివారి రథోత్సవము నిర్వహించారు. జాల పెద్ద సత్తయ్య ఆధ్వర్యంలో శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి నాటక ప్రదర్శన కనువిందు చేసింది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు గాలి రవికుమార్ గౌడ్, గాలి సరిత, సర్పంచ్ జాల యాదయ్య,వైస్ చైర్మన్ వెలుగు భిక్షం, ఉప సర్పంచ్ మేకల కోటిరెడ్డి, కమిటీ సభ్యులు పోలేపల్లి భద్రయ్య, రావుల సైదులు గౌడ్, మేడి వెంకన్న,మోపూరి ఆచారి, తడకమళ్ల అంజయ్య, గంగసాని యాదయ్య వెలుగు జలేందర్, కమతం శ్రీనివాస్ రెడ్డి, ఇటికాల శేషయ్య, జాల నర్సింహ్మ, పోలేపల్లి నర్సింహ్మ,పగిళ్ల రాజశేఖర్, వద్దిరెడ్డి నర్సింహ్మరెడ్డి, వెలుగు సత్యనారాయణ, పోలేపల్లి రవి, మల్లోజు సంతోష్, బైరు మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈద్‌ఉల్-ఫితర్ రంజాన్ వేడుకలు







**జమ్మికుంట మార్చి 21 (ప్రజావాణి):**ఆత్మపరిశుద్ధి పాపప్రక్షాళనం దానధర్మాచరణము విశ్వ మానవతా ప్రబోధము స్నేహ సౌభాతృత్వం శాంతి సామరస్యాలకు ప్రతీకగా జమ్మికుంట బిజిగీర్ షరీఫ్ గ్రామంలో దాదాపు వందలాది పైగా ముస్లింలు శనివారం నాడు ఆనందోత్సాహల మధ్య ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ నెలసరి రోజాలను కఠిన నియామాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో పాటించిన ముస్లింలు శుక్రవారం నాటి రాత్రి షవ్వాల్ నెల చంద్ర దర్శనంతో రోజాలను (ఉపవాసాలను) విరమించి రంజాన్ పండుగను సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారుపండుగా రోజున తయారుచేసిన తీపి వంటకం అయిన షిర్ ఖుర్మాను స్వీకరించిన అనంతరం నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గా మైదానంలో ఈద్-ఉల్-ఫితర్ పండుగ ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్థనలు నిర్వహించారుస్థానిక ఈద్గాల వద్ద మత గురువులు మౌలానా మొహమ్మద్ నౌమాన్ హష్మీ చదివి వినిపించిన ఖురాన్ లోని సూక్తులను అల్లాహ్ ఆదేశాలను ముస్లిం సోదరులు ఆలకించారు దాన గుణానికి నిదర్శనంగా పేదలకు ఫిత్ర వస్త్ర దానం తో పాటు షీర్ ఖుర్మా ను పంచారు ఇతర మతాలకు చెందిన తమ మిత్రులకు ఇరుగుపొరుగు వారితో పరస్పరం అలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ పండుగ సందర్భంగా పెద్దలు పిల్లలకు ఈది (నగదు రూపంలో బహుమానం) ఇవ్వడం సాంప్రదాయంఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ తెలుపుతూ సందడిగా కనిపించారు? ఇటీవలే ఎన్నికైన బిజీగిర్ షరీఫ్ 9వ వార్డు సభ్యులు మొహమ్మద్ నయీముద్దీన్.కి ఈద్గా వద్ద శాలువాతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి సయ్యద్ సమీర్ ఈద్గా దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్.దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్ దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్ సభ్యులు అహమ్మద్ లతీఫ్ హుస్సేన్? జలీల్ తదితరులు పాల్గొన్నారు

# సత్యం, ధర్మం, పవిత్ర ఆలోచనల సమాహారమే రంజాన్...

- పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన నెల రంజాన్..
- మానవకోటికి ఇది మార్గదర్శకం..
- అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలిపే ఆనంద వేడుక రంజాన్..
- ముస్లిం సమాజానికి ఈద్ ముబారక్.... మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు..





**కోదాడ, మార్చి 21/ ప్రజావాణి :**సత్యం, ధర్మం, పవిత్ర ఆలోచనల సమాహారమే రంజాన్ అని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. శని వారం కోదాడ పట్టణం లోని సాలార్జంగ్ పేట ఈద్గా లో రంజాన్ పర్వ దినం ప్రార్థనల అనంతరం మునిసిపల్ వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లతో కలిసి ముస్లిం లకు ఈద్ ముబారక్ తెలిపి మాట్లాడారు.పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన నెల రంజాన్ అని మానవకోటికి ఇది మార్గదర్శకం అన్నారు.అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలిపే ఆనంద వేడుక రంజాన్ అన్నారు. ముస్లింల సంక్షేమానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ల సహకారం తో కృషి చేస్తామన్నారు. ఈద్గా, షాది ఖానా లకు మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లు నిధులు మంజూరు చేశారన్నారు.ముస్లిం సమాజానికి ఈద్ ముబారక్ తెలిపారు. కాగా పాలక వర్గం పక్షాన ముస్లిం ఈద్గా ప్రార్థనలకు ముమ్మర ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లపట్ల ముస్లిం లు ఆనంద ఉత్సవాలు వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చీమ నరేష్ బాబు, వైస్ ఛైర్మన్ మల్లీశ్వరి,కమిషనర్ రమాదేవి, మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, బాగ్దాద్, బాజాన్, అజీమ్, మధర్, సాహెబ్, ఫయాజ్, మునిసిపల్ పలు వార్డుల కౌన్సిలర్ లు,పాల్గొన్నారు.

# మంత్రివర్గ ప్రక్షాళనలో ప్రభుత్వ విప్ ఐలయ్యకు ఛాన్స్ దక్కేనా...?

- ప్రభుత్వ విప్..టూ.. మంత్రి..?
- యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రత్యేక కథనం..



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 21:**రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల అనంతరం వచ్చే ఏప్రిల్ నెలలో మంత్రివర్గ ప్రక్షాళన జరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రివర్గ విస్తరణలో ఎవరికి కొత్తగా చోటు లభిస్తుంది. అనే ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. బీర్ల ఆయిలయ్యకు మంత్రివర్గంలో చోటు లభించే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. ఆలేరు శాసనసభ్యుడిగా , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా , యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి గా ఒక్కొక్క రాజకీయ మెట్టు ఎక్కుతున్న బీర్ల ఆయిలయ్య ఎప్పటికప్పుడు తన సమర్థతను చాటుకుంటూ.. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ దృష్టిలో.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిలో ఉన్నట్లు సమాచారం. సామాజిక వర్గపరంగా చూసిన బీసీ యాదవ వర్గం నుంచి ఆయనకు అవకాశం అధికంగా వస్తున్నట్లు తెలుస్తుంది. రానున్న రెండున్నర సంవత్సరాలు రాష్ట్ర ప్రభుత్వానికి కీలకమైనవని.. శాసనసభ లోపల వెలుపల విపక్షాలు తమ వాయిస్ ను పెంచుతున్నాయి. విపక్షాల విమర్శలను తిప్పి కొట్టడంలో బీర్ల ఐలయ్య సమర్థవంతమైన సిద్ధ హస్తులు. మంత్రివర్గంలో ఒక్క విప్ కు అవకాశం ఇస్తే..అది ఒక్క ఐలయ్యకు దక్కనున్నదని కాంగ్రెస్ రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ , పురపాలక సంఘం ఎన్నికలలో ఆయన తనదైన శైలిలో సత్తాను చాటుకున్నారు. మెరుగైన ఎన్నికల వ్యూహ రచనలతో మంచి ఫలితాలను సాధించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్ కు తిరుగులేదు.. అనే స్థితికి తీసుకువచ్చారు. ప్రజల అభిమానం , వాగ్ధాటి , కాంగ్రెస్ పార్టీలోనూ ప్రభుత్వంలోనూ మంచి పట్టును సాధించిన బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి తథ్యమని కాంగ్రెస్ పార్టీ విశ్లేషకులు రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలోనూ.. సభలు సమావేశాలలోనూ.. ప్రభుత్వ కార్యక్రమాలలోనూ ఆయన నిర్వహించే నిత్య పర్యటనలతో బిజీ బిజీగా గడుపుతూ ప్రతినిత్యం వార్తల్లో వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. తనకు ఏ పదవి లభించిన ఆ పదవికి వన్నె తీసుకురావడం ఆయనకే చెల్లుతుంది. కాంగ్రెస్ కంచు కోటగా యాదాద్రి భువనగిరి జిల్లాను తీర్చిదిద్దుతున్నట్లు బీర్ల ఆయిలయ్యకు చోటు ఖాయమని అధికార పార్టీ నేతలు..ఇతర పార్టీ నేతలు..విశ్లేషకులు భావిస్తున్నారు.

# పండిత్ దీన్ దయాల్ ప్రశిక్షణ అభియాన్.ప్రారంభించిన

- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి
- కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్
- దేశ పునర్నాణమే బిజెపి లక్ష్యం





**జమ్మికుంట మార్చి 21 (ప్రజావాణి):**జమ్మికుంట, ఇల్లంతకుంట మండల సంబంధించిన ముఖ్య కార్యకర్తలు బిఎల్ఓ 2 , పోలింగ్ బూత్ అధ్యక్ష ,కార్యదర్శులతో 24 గంటల (ఒకరోజు) శిక్షణ తరగతులు జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాసు లు ప్రారంభించారుఈ కార్యక్రమంలో 210 మంది కార్యకర్తలు శిక్షణకు హాజరై పార్టీ నియమావళి, క్రమశిక్షణ ,దేశభక్తి అనేక అంశాలపై శివరాత్ నిర్వహణ ప్రారంభమైదిఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి వెంకటరామరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, కార్యక్రమం ప్రబారి పుప్పాల రఘు, ఓబీసీ మోర్చాజిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రశిక్షణ జిల్లా సహ కన్వీనర్ గుజ్జ శ్రీనివాస్, నరేట్ల ప్రవీణ్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల విజయ గణపతి, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మందమర్రిలో 50 లక్షలతో షాదీ ఖానా ఏర్పాటు

● రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వివేక్

**మందమర్రి, (మన ప్రజావాణి) మార్చి 21:**రంజాన్ పండుగ ను పురస్కరించుకొని మందమర్రి విద్యానగర్, సీఈఆర్ క్లబ్ సమీపంలోనీ ఈద్గా ల వద్ద ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనల్లో పాల్గొన్న కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి.ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వివేక్. మంత్రి వివేక్ మాట్లాడుతూ గంగ జమున తహసిబ్ లాగా చెన్నూరు నియోజక వర్గంలో ముస్లిం సోదరులు పాటిస్తారు.ప్రేమ అనురాగాలు,మానవత్వంతో ప్రజలందరూ ఉన్నప్పుడే సమాజం సుభిక్షంగా ఉంటుంది అన్నారు.మందమర్రిలో 50 లక్షలతో షాదిఖానా,ఈద్గా వద్ద కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసేందుకు పనులను త్వరలోనే



ప్రారంభిస్తానని తెలిపారు.సింగరేణి సంస్థ తో మాట్లాడి ఈద్గా వద్ద కమాన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్సి ప్రతినిధి మార్చ్ 21** పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా.. మద్నూర్, డోంగ్లీ మరియు బిచ్కుంద మండల కేంద్రాల్లో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు..ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రార్థనలు నిర్వహించి,వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ.. సమాజంలో సౌభ్రాతృత్వం,ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ,అన్ని మతాల ప్రజలు కలిసి శాంతి,సామరస్యంతో జీవించాలని ఆయన పిలుపునిచ్చారు..రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,మతపెద్దలు,పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు..

# లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఘనంగా హంగర్ రిలీఫ్ కార్యక్రమం.

● ఆకలిని జయిద్దాం. నినాదంతో సేవా కార్యక్రమాలపై దృష్టి.

**చిత్తూరు మార్చి 21 ప్రజావాణి:**అంతర్జాతీయ స్థాయిలో సేవా తత్వంతో పనిచేస్తూ సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్న లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ సేవలు అభినందనీయమని రీజియన్ చైర్ పర్సన్ లయన్ ఏవి భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం చిత్తూరు జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 317 రీజియన్-6 ఆధ్వర్యంలో రీజియన్ మీట్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ బివి కృష్ణారెడ్డి, పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ సివి భానుమూర్తి రెడ్డి, అప్పల యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ఆర్ సత్యనారాయణ, లయన్ పి.రవి, ఆర్. ధీరజ్, కె. మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడుతూ రీజియన్ చైర్ పర్సన్ లయన్ ఏవి.భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హంగర్ రిలీఫ్ కార్యక్రమం ద్వారా అనేక పేద కుటుంబాలకు ఆహారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.




అనంతరం లయన్ ఏవి భాస్కర్ మాట్లాడుతూ "మేము సేవా చేస్తాము" అనే నినాదంతో ప్రపంచంలోనే అతిపెద్ద సేవా సంస్థగా గుర్తింపు పొందిన లయన్స్ ఇంటర్నేషనల్, సుమారు 13.9 లక్షల మంది సభ్యులతో 200 కు పైగా దేశాలలో సేవలు అందిస్తున్నదని తెలిపారు. దార్శనికత యువత అభివృద్ధి, విపత్తు సహాయం, పర్యావరణ పరిరక్షణ, మధుమేహ నియంత్రణ, మానసిక ఆరోగ్యం మానవతా సేవలు, బాల్య క్యాన్సర్ వంటి తొమ్మిది ప్రధాన రంగంలో సంస్థ కార్యక్రమాలు చేపట్టి నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఆకలి నివారణ కూడా అత్యంత ప్రాధాన్యమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రసాదిస్తూ తెలియజేశారు. ప్రపంచ గణాంకాలను ప్రస్తావిస్తూ ప్రతి 10 సెకన్లకు ఒక చిన్నారి ఆకలితో ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి రాత్రి 7.83 మిలియన్ల మందికి పైకి ప్రజలు ఆకలితో నిద్రపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆకలి నివారణ కలిసి ఆకలిని జయిద్దాం అనే అంశంతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆకలి సమస్య వెనుక ఉన్న వాస్తవాలను గుర్తు చేస్తూ అద్దె చెల్లించాలా, లేదా ఆహారం కొనాలా అనే క్లిష్ట పరిస్థితిలో ఉన్న తల్లులు పాఠశాలలో ఆకలితో ఏకగ్రత కోల్పోతున్న విద్యార్థులు,నిశ్శబ్దంగా భోజనం చేస్తున్న వృద్ధులు వంటి అనేకమంది జీవితాల్లో మార్పు తీసుకురావడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం ఈ సమావేశం ద్వారా ఆకలి సమస్యలపై అవగాహన పెంపొందించడం సమాజసేవ పట్ల నిబద్ధతను, మరింత బలపరచడం సమర్థవంతమైన హంగర్ రిలీఫ్ కార్యక్రమాలను రూపొందించడం, ఆపదలో ఉన్న వారికి సహాయ హస్తం అందించడం, లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మిట్టామహేంద్ర, మరియు సభ్యులు, సేవా కార్యకర్తలు వివిధ ప్రాంతాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులతో రంజాన్ శుభాకాంక్షలు పంచుకున్న సరోజ్ రెడ్డి

● భూత్పూర్ ఈద్గా వద్ద ప్రార్థనల్లో పాల్గొని ఐక్యతకు సందేశం





**ప్రజావాణి దేవరకద్ర :** భూత్పూర్ మున్సిపాలిటీలో రంజాన్ పండుగ సందర్భంగా శనివారం ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ప్రముఖ న్యాయవాది, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మందడి సరోజ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన ముస్లిం సోదరులను కలుసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలు సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీకలని ఆయన పేర్కొన్నారు. రంజాన్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించిన సరోజ్ రెడ్డి, అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజలతో కలిసిమెలిసి పండుగలను జరుపుకోవడం ద్వారా సామాజిక ఐక్యత మరింత బలపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ బస్వరాజ్ గౌడ్, కౌన్సిలర్ ప్రేమ్ కుమార్, మురళీ గౌడ్, సాదిక్, సమీర్, చంద్రశేఖర్ గౌడ్, సత్యనారాయణ గౌడ్ తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయనామ సంవత్సరం బడ్జెట్‌లో 6శాతం నిధులు వ్యవసాయ రంగానికి కేటాయించాలని

● తెలంగాణ రైతు సంఘంజిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరిరాము

**జమ్మికుంట మార్చి 21( ప్రజావాణి):**రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయనామ సంవత్సరం అని ప్రకటించి బడ్జెట్‌లో కోత పెట్టడం వ్యవసాయ రంగాన్ని విస్మరించడమేశనివారం రోజు ఇల్లంతకుంట మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరిరాముమాట్లాడుతూవ్యవసాయనామ సంవత్సరం అని ముఖ్యమంత్రి ప్రకటించి బడ్జెట్‌లో మాత్రం కోత విధించడం విడ్డూరమని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ విమర్శిస్తుందని అన్నారు 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.23,179 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు గత సంవత్సరం 24వేల కోట్లు కేటాయించగా ఈ సంవత్సరం తగ్గించారు. గవర్నర్ ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం క్యూర్ ప్యూర్ రేర్ లక్ష్యాలుగా ప్రకటించి రేర్‌లో వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపుల ద్వారా వ్యవసాయోత్పత్తులు 236.87 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగినట్లు ప్రకటించారు వ్యవసాయరంగం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1.11 లక్షల కోట్లు కాంట్రిబ్యూట్ చేస్తున్నట్లు చెప్పారు. రుణమాఫీ రైతు భరోసా గ్రామ



అధికారుల నియామకం లైసెన్స్‌డ్ సర్వేయర్‌ల నియామకం ద్వారా వ్యవసాయ రంగాన్ని అభివద్ధి చేస్తున్నట్లు ప్రకటించారు కానీ భూ భారతి అమల్లో రెవెన్యూ కోర్ట్‌ల పునరుద్ధరణ 11 అంశాల పహాణి పత్రికలో వాస్తవ సాగుదార్లు (కౌలు దార్లు) పేరు నమోదు పంటల బోనస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన పంటల కనీస మద్ధతు ధరల నిర్ణయంకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు లేవు. వ్యవసాయ ప్రణాళిక ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదల వల్ల రాష్ట్ర అవసరాల మేరకు ఉత్పత్తి చేయడానికి తగిన ప్రణాళిక లేదు అని అన్నారు. పత్తి, వరి పంటలను మాత్రమే మద్ధతు ధరల ఆధారితంగా సాగు చేస్తున్నారు. ఆ రైతులకు కూడా కనీస మద్ధతు ధరలు అమలుకావడం లేదు. భూ భారతి అమలు చేయడం వల్ల కౌలు దార్లకు ఆర్థిక రక్షణ లేకపోవడంతో ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారు. ఒక వైపున వ్యవసాయాభివద్ధి అంటూ మరో వైపున యేటా 460 మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు రుణ ప్రణాళిక అమలు జరగడంలేదు. లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్లు పంటల రుణ ప్రణాళిక తయారు చేయకపోగా, రాష్ట్ర రుణ ప్రణాళిక అమలు జరపడంలేదు.ప్రభుత్వ ప్రకటనలకు, లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు లేకపోవడంతో వ్యవసాయ రంగంలో మాంద్యం పెరుగుతుంది. ప్రస్తుత బడ్జెట్‌లో వ్యవసాయరంగం బీమా సౌకర్యం, ప్రకృతి వైపరీత్యాల పరిహారం, మార్కెట్ జోక్యం పథకం కింద నిధుల కేటాయింపు లేదు అందుకు అనుగుణంగా బడ్జెట్‌ను సవరించాలని, కనీసం బడ్జెట్‌లో 6శాతం నిధులు వ్యవసాయ రంగానికి కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది.

# రంజన్ సందర్భంగా ఈద్గా లో ముస్లిం సోదరులకు రంజన్ శుభాకాంక్షలు తెలిపిన

● మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ వైస్ చైర్మన్ జావిద్







**జమ్మికుంట మార్చి 21 (ప్రజావాణి):**పవిత్ర రంజాన్ పర్వదినం పురస్కరించుకొని జమ్మికుంట పట్టణ పరిధిలోని పలు ఈద్గా లలో ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ వేళల్లో ఈద్గా కు ముస్లిం సోదరులకు అలై బలై తో రంజన్ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ రంజన్ మాసం మొత్తం ఉపవాసదీక్షలు అనంతరం జరుపుకునే ఈ పండుగ వాతావరణంలో ముస్లిం సోదర సోదరీమణులను ఆ అల్లా చల్లగా చూడాలని అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ కొలుగూరి సురంజన్ కొలుగురి సురేష్ చింతల శ్రీనివాస్ మాచెర్ల రాజు కందాల రాము మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాపాయ స్థితిలో పసిబాబు

● రోజుకు రూ.2.5 లక్షల వైద్య ఖర్చులు, దాతల సహాయం కోసం తల్లిదండ్రుల వేడుకోలు.

**తిరుమలాయపాలెం, ప్రజావాణి, మార్చి 21** ఇల్లంతా చిలిపి నవ్వులతో అలరించాల్సిన ఓ పసిబాబు ప్రస్తుతం ఆసుపత్రి మంచంపై ప్రాణాలతో పోరాడుతున్నాడు.మండల కేంద్రమైన తిరుమలాయ పాలెం గ్రామానికి చెందిన బాణోత్ నరేశ్--అనూష దంపతుల రెండేళ్ల మూడు నెలల కుమారుడు లోహిత్ రాథోడ్‌కు బ్రెయిన్ ఇన్ఫెక్షన్ సోకడంతో పరిస్థితి విషమంగా మారింది.మొదట సాధారణ జ్వరంగా ప్రారంభమైన అనారోగ్యం క్రమంగా తీవ్రమై, ఎలాంటి స్పష్టమైన లక్షణాలు కనిపించకుండానే బ్రెయిన్ ఇన్ఫెక్షన్‌గా మారింది. ఇటీవల ఒక్కసారిగా పిడుసులు రావడంతో చిన్నారి కుప్పకూలిపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఎమ్మారై పరీక్షలు చేయగా అసలు విషయం బయటపడింది. ఈ వ్యాధి ప్రాణాంతకమైందని, తక్షణమే ఖరీదైన చికిత్స అవసరమని వైద్యులు సూచించారు.ప్రస్తుతం సికింద్రాబాద్‌లోని కాకాగూడలో ఉన్న రెయిన్‌బో చిల్డ్రన్స్ మెడికేర్ ఆసుపత్రిలో చిన్నారికి చికిత్స అందిస్తున్నారు. రోజుకు సుమారు రూ.2 లక్షల నుంచి రూ.2.5 లక్షల వరకు వైద్య ఖర్చులు అవుతున్నాయని తల్లిదండ్రులు తెలిపారు. ఒక్క ఇంజెక్షన్ ధర రూ.26 వేలు కాగా, రోజుకు ఒకటి అవసరం అవుతోంది. ఆ ఇంజెక్షన్ ఇవ్వడానికి కూడా దాదాపు 12 గంటల సమయం పడుతోందని వారు వెల్లడించారు.రైస్ గోదాంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న తండ్రి నరేశ్‌కు ఈ




భారీ ఖర్చులు భరించడం సాధ్యం కావడం లేదు. ఇప్పటివరకు సుమారు రూ.6 లక్షలు ఖర్చు చేసినప్పటికీ, ఇంకా చికిత్స కొనసాగించేందుకు ఆర్థిక సహాయం అవసరమని తెలిపారు. తమ కుమారుడిని కాపాడాలని తల్లిదండ్రులు దాతలను చేతులెత్తి వేడుకుంటున్నారు.సహాయం చేయదలచిన వారు బ్యాంక్ ఖాతా నంబర్ 62220091407 (IFSC: SBIN0065055, SBI ఖమ్మం బ్రాంచ్, ఖాతాదారు: బాణోత్ నరేశ్ కుమార్) కు లేదా ఫోన్ పే/గూగుల్ పే నంబర్లు 9505663345, 7993597599, 9490470959 కు తమవంతు సహాయం అందించాలని వారు కోరుతున్నారు.




# జుక్కల్ లో యూత్ మండల అధ్యక్షులు సతీష్ పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ వేడుకలు..

● ఉప సర్పంచ్ ఫిర్దోస్ ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి ఇఫ్తార్ విందు..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్సి ప్రతినిధి మార్చ్ 21** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో కలిసి ముస్లిం సోదరులు రంజాన్ పండుగను శనివారం ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కులమతాలకు అతీతంగా ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ 'ఈద్ ముబారక్' శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమనికి యూత్ మండల అధ్యక్షులు సతీష్ పటేల్ హాజరై ముస్లిం సోదరులకు ఆలింగనం చేస్తూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లిం సోదరులు వారికి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.... రంజాన్ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు తీసుకుని రావాలని ఆకాంక్షించారు.శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణంలో కార్యక్రమాలు జరిగాయి. అలాగే ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మరియు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# ముస్లిం మహిళలకు రంజాన్ అందిస్తున్న నూతన వస్త్రాములు పంపిణీ

- ముస్లింలకు ప్రభుత్వ తోఫా అందించిన ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు



**జమ్మికుంట మార్చి 21 (ప్రజావాణి):** ఇల్లంతకుంట మండలం శ్రీరాముల పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మహిళలకు రంజాన్ అందిస్తున్న నూతన వస్త్రాలను ఇల్లంతకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో నడిపించడం జరుగుతుందని అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లింలకు అందిస్తున్న నూతన వస్త్రాలను వారికి అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాల వారిని సమానంగా చూస్తుందని కులమతాలకు అతీతంగా అందరం కలిసిమెలిసి ఉండాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మణ్ గ్రామ శాఖ అధ్యక్షులు సురేష్,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి ఉప ముఖ్యమంత్రి కి ఆహ్వానం



**ముదిగొండ మార్చి 21 ప్రజావాణి:** ముదిగొండమండలంలోని ముత్తారం గ్రామం నందు ఈనెల 27 రాత్రి 7.00 గంటలకు జరుగు శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణం నకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు నీ శనివారం నాడు హైదరాబాద్ ప్రజా భవన్ నందు జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్ నాయకత్వంలో కలిసి వారికి సాదరంగా ఆహ్వానం పలికారు. బడ్జెట్ సమావేశాల వలన వత్తిడి ఉన్నా తప్పకుండా ఈసారి ముత్తారం సీతారాముల కళ్యాణానికి తప్పక వస్తానని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ లంజపల్లి మమత, దేవాలయ చైర్మన్ లతా, వనం వారి కృష్ణాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు పొదిలి తిరపయ్య, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు లంజపల్లి బుచ్చయ్య,మాజీ చైర్మన్ తుళ్లూరి జీవన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్ట వీరయ్య, ముప్పారపు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



**విర్నపెల్లి /ప్రజావాణి :** రాజన్న సిరిసిల్ల జిల్లా విర్నపెల్లి మండలంలోని శాంతినగర్ గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుగులోత్ గోపాల్ (36) అప్పుల బాధ తట్టుకోలేక శుక్రవారం రోజు సాయంత్రం సమయం లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.ఈ ఘటనపై మృతుడి తండ్రి రాంరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఎస్సై తెలిపారు.గ్రామంలో ఈ ఘటనతో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# వికారాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..





**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,మార్చి21:** పూడూరు మండలం రాకంచెర్ల - సోమన్ గుర్తు మధ్యలో జాతీయ రహదారి పై అతివేగంతో ఆటోను ఢీకొట్టిన కారు...ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురికి తీవ్ర గాయాలు,ప్రమాదానికి కారణమైన కారు పరారైనట్టు సమాచారం,హైదరాబాదు నుండి తమఆటో, లో బొంరేస్ పేట్, మండలం తుంకిమెట్ల తాండ,కు ఓ వివాహానికి హాజరయ్యేందుకు వస్తున్నట్టు చిన్నారి తెలిపింది.బాధితులు కోడంగల్ మండలం పర్సాపూర్ తాండకు చెందినట్టు తెలిసింది.

# సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలి

- సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నవీన్ తేజ



**కోదాడ, మార్చి 21/ ప్రజావాణి :** హుజూర్ నగర్ నియోజకవర్గ మఠంపల్లి మండలంలో ఈనెల 24న జరగబోయే సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర ఐదవ మహాసభలను విజయవంతం చేయాలని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నవీన్ తేజ పిలుపునిచ్చినారు. శనివారం కోదాడ పట్టణంలో ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 24న మఠంపల్లి మండలం వి.ఆర్.ఎల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరగబోయే సమాచార హక్కు చట్టం 2005 రాష్ట్ర మహాసభలకు సూర్యాపేట జిల్లా నలుమూలల నుంచి ఆర్టిఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సంస్థలో పనిచేస్తున్న పాతవారికి మరియు కొత్తవారికి సముచిత స్థానము గౌరవం ఇవ్వడంతో పాటు, నూతన కమిటీల ఏర్పాటు, ఐడి కార్డ్స్ మరియు అభివృద్ధి పనులు పారదర్శకత అవినీతిరహిత సమాజ నిర్మాణానికి సంస్థ నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ గెల్లా పవన్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జ్ గడ్డం అంజి, కోదాడ మండల గౌరవ అధ్యక్షులు అమరబోయిన వీరబాబు, మునగాల మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్ లో మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ వేడుకలు..

**మన ప్రజావాణి జుక్కల్ ఆర్సి ప్రతినిధి మార్చ్ 21:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో 13వ వార్డు సభ్యులు హైదర్ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను శనివారం ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కులమతాలకు అతీతంగా ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ‘ఈద్ ముబారక్’ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమనికి మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే బిఆర్ఎస్ నాయకులు హాజరై ముస్లిం సోదరులకు ఆలింగనం చేస్తూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లిం సోదరులు వారికి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.... రంజాన్ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు తీసుకుని రావాలని ఆకాంక్షించారు .శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణంలో కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..



# జిల్లా పరిషత్ కార్యాలయంలో ఐదవ స్థాయి సంఘ సమావేశం

**చిత్తూరు మార్చి 21 ప్రజావాణి :** చిత్తూరు జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో 5వ స్థాయి సంఘ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా సంక్షేమ స్థాయి సంఘము చైర్మన్ తవణంపల్లి జడ్పిటిసి భారతి మధు కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సంక్షేమ స్థాయి సంఘము చైర్మన్ భారతి మధు కుమార్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లలు, తల్లులు , చిన్నారులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని కోరారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కేంద్రాల ద్వారా మహిళలకు, గర్భిణీ స్త్రీలకు, చంటి పిల్లల తల్లులకు, చిన్నారులకు, పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని వెల్లడించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు సిబ్బందులు తదితరులు పాల్గొన్నార



# జన్మదినాన్ని సేవ కార్యక్రమాలతో...

- వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ
- కొత్తపల్లిలో సిమెంట్ బెంచీల వితరణ.
- జిల్లా మోకు దెబ్బ గౌడ సంఘం అధ్యక్షులు లచ్చులా గారి శ్రీనివాస్.





**గంభీరావుపేట /ప్రజావాణి :** గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సిరిసిల్ల జిల్లా మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు లచ్చులాగారి శ్రీనివాస్ గౌడ్ తన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో సార్థకంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని అనాథ వృద్ధాశ్రమాన్ని సందర్శించి, అక్కడి వృద్ధులతో ఆత్మీయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. అనంతరం వారికి పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.అలాగే కొత్తపల్లి గ్రామంలోని పలు దేవాలయాల వద్ద బస్టాండ్ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం ఎనిమిది సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేయించారు. ఈ బెంచీలు గ్రామ ప్రజలకు, ముఖ్యంగా వృద్ధులకు విశ్రాంతి తీసుకునేందుకు ఎంతో ఉపయోగపడనున్నాయి. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు పెద్దూరి పర్శా గౌడ్, ఎన్. దేవగౌడ్, ఎల్. రాజు, గౌడ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు స్థానికులు పాల్గొన్నారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# రోజురోజుకూ పెరుగుతున్న గ్యాస్ కష్టాలు ఏజెన్సీల వద్ద జనం బారులు



**ఆదిలాబాద్ జిల్లా :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వంట గ్యాస్ వినియోగదారులకు తిప్పలు తప్పటం లేదు. గ్యాసు కొరత లేదని అధికారులు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. గ్యాస్ డెలివరీ కోసం ఏజెన్సీ వద్ద వినియోగదారులు బారులు తీరుతున్నారు. కొన్నిచోట్ల నో స్టాక్ అంటూ బోర్డులు పెడుతుండటంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. గ్యాస్ ఏజెన్సీల వద్ద బారులు తీరుతున్న కస్టమర్లు : గ్యాస్ కష్టాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో వంట గ్యాస్ కొరత తీవ్ర రూపం దాలుస్తోంది. పలుచోట్ల ఖాళీ సిలిండర్లతో వినియోగదారులు క్యూలు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. బుక్ చేసుకొన్న మూడు, నాలుగు రోజులకు కూడా గ్యాస్ సిలిండర్ డెలివరీ కాకపోవడంతో వినియోగదారులు ఏజెన్సీల వద్దకు పరుగులు తీస్తున్నారు. ఉదయం నుంచి గ్యాస్ కోసం పడిగాపులు కాస్తున్నా, సరిపడే గ్యాసు లేక చాలా మంది ఉట్టి చేతులతో వెనుదిరుగుతున్నారు. స్టాక్ ఆలస్యమైనందు వల్లే ఇబ్బందులు : ఆదిలాబాద్‌లో ఉన్న 3 ఏజెన్సీల్లో ఒకటి మినహాయిస్తే మిగిలిన రెండు ఏజెన్సీలకు వచ్చే గ్యాసు వివరాలేవీ వెల్లడి కావటం లేదు. నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి. ఫోన్లలో డెలివరీ అయినట్లు సందేశం వచ్చిందని ఏజెన్సీని సంప్రదిస్తే వారు చెప్పే సమాధానంతో ప్రజలు అయోమయంలో పడుతున్నారు. ఏజెన్సీ నిర్వాహకులు వాటిని బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అయితే నిర్వాహకుల నుంచి మాత్రం భిన్నమైన స్వరం వినిపిస్తోంది. స్టాక్ ఆలస్యమైనందున కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని, స్టాక్ వస్తే అందరికీ గ్యాస్ సర్దుబాటు చేస్తామని వారు చెబుతున్నారు. గృహ వినియోగానికి సంబంధించిన వంట గ్యాసును కొంతమంది ఏజెన్సీ నిర్వాహకులు బ్లాక్‌లో అమ్ముకుంటున్నారన్న వాదన కస్టమర్లలో బలంగా వినిపిస్తోంది. అధికారులు దీనిపై దృష్టి సారించి, సామాన్యులకు మెరుగైన సేవలు అందించాలని కోరుతున్నారు. "గ్యాస్ డెలివరీ ఇచ్చినట్లుగా మాకు మెసేజ్?లు వస్తున్నాయి. కానీ గ్యాస్ పంపిణీ మాత్రం ఇంకా చేయలేదు. ఇక్కడకు వచ్చి అడిగితే అందరికీ అవే మేసేజ్?లు వస్తున్నాయి. లైన్?లో నిలబడు అని చెబుతున్నారు. డెలివరీ చేసినప్పుడు లైన్‌లో మేమెందుకు నిలబడాలి. మేము ప్రైవేట్ జాబులు చేసుకుని బతుకున్నాం. ఉద్యోగాలకు వెళ్లకుండా ఇలా రోజూ లైఎలో నిలబడమంటారా సిబ్బంది మాతో ర్యాష్?గా మాట్లాడుతున్నారు. ప్రతి ఒక్కరికీ ఉన్న సమస్య ఏంటంటే సమయం వృథా అవుతుంది. డోర్ డెలివరీ చేయాల్సిన కంపెనీలు అలా చేయడం లేదు. ప్రతి ఉదయం ఐదు గంటల నుంచి సిలిండర్లను ఇక్కడ పెట్టుకుని నిలబడుతున్నాం. స్కూళ్లకు వెళ్లాల్సిన పిల్లలకు, పనులకు వెళ్లాల్సిన పెద్దలకు ఇబ్బంది కలుగుతోంది. గ్యాస్ నిర్వాహకులు, ప్రభుత్వాలు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం."– స్థానికులుఇంకా ఎన్ని రోజులు వేచి చూడాలి : నాకు గ్యాస్ రాకుండానే డెలివరీ అయినట్లుగా సెల్?ఫోన్?లో మెసేజ్ వచ్చింది. ఇదే విషయం గ్యాస్? ఏజెన్సీ వారిని అడిగితే దానికి సాంకేతిక సమస్య ఉంది అని చెబుతున్నారు. మరో మార్గం లేక కట్టెల పొయ్యిపై వండుకుని తింటున్నాం. మేం పనులు చేసుకుంటూ బతికే వారం. గ్యాస్‌కోసం మూడు రోజుల నుంచి లైన్లో ఉంటూనే ఉన్నాం. ఇలా ఎన్ని రోజులు నిలబడి ఉండాలి. అధికారులు చొరవ చూపాలని కోరుతున్నా' అని మరో వ్యక్తి రావడంలో జాప్యం అవ్వడం వల్ల పంపిణీ కొంత ఆలస్యమవుతుంది. సిలిండర్లు లేవు అనే వార్తలను ఎవరూ నమ్మొద్దు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలు అవాస్తవం. జిల్లా యంత్రాంగం కూడా అదే విషయాన్ని అందరికీ చెబుతున్నారు. ప్రజలెవ్వరూ ఆందోళన చెందవద్దని సూచిస్తున్నాం. – గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది

# జీవన్ రెడ్డి ఇంటికి మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి.. బుజ్జగింపులు షురూ



**హైదరాబాద్ :** కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్న మాజీ మంత్రి, సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డికి బుజ్జగింపులు మొదలయ్యాయి. పార్టీ వీడకుండా ఉండేందుకు ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ సంప్రదింపులు మొదలుపెట్టారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ.. అసలు కాంగ్రెస్ నాయకులకు అన్యాయం చేయడంపై జీవన్ రెడ్డి కొంతకాలంగా బహిరంగంగానే అసమ్మతి తెలుపుతున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కూడా ఆయన అధిష్ఠానాన్ని కోరారు. కానీ హైకమాండ్ పట్టించుకోకపోవడంతో పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో సమావేశానికి రావాలని రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆహ్వానించారు. కానీ ఇవాళ మీనాక్షి నటరాజన్‌తో జరగాల్సిన మీటింగ్‌కు జీవన్ రెడ్డి గైర్హాజరయ్యారు. ఈ క్రమంలోనే జీవన్ రెడ్డి ఇంటికి ఉదయం మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెళ్లారు. జీవన్ రెడ్డితో అల్పాహారం చేస్తూ ముచ్చటిస్తున్నారు. కాగా, రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ లేదని జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సమయంలో మీడియాను లోపలికి అనుమతి ంచకుండా రహస్యంగా చర్చిస్తున్నారు. ఈ నెల 25వ తేదీన కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి రాజీనామా చేస్తున్నారని సమాచారం.

# మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి షాక్



**హైదరాబాద్, మార్చి 21:** బీఆర్ఎస్ నేత, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌పై జరిగిన పోలీసుల దాడి, తదనంతర పరిణామాలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్నాయి. పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్ సీజ్: అసలేం జరిగిందంటే.. మొయినాబాద్‌లోని అజీజ్‌నగర్ పరిధిలో ఉన్న రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌పై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ ఫామ్ హౌస్ డ్రగ్స్ కార్యాకలాపాలకు నిలయంగా మారిందనే పక్కా సమాచారంతో పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. మొయినాబాద్ పోలీసులు ఫామ్‌హౌస్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. డ్రగ్స్ పార్టీ నిర్వహించిన సమయంలో ఫామ్‌హౌస్‌లో జరిగిన పార్టీకి హాజరైన వారి విలాసవంతమైన వాహనాలను కూడా పోలీసులు సీజ్ చేశారు. ఈ ఫామ్‌హౌస్‌ను అసైన్డ్ భూమిలో నిర్మించినట్లు రెవెన్యూ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. భూ వివాదం – రెవెన్యూ అధికారుల నివేదికరోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్ నిర్మాణం చుట్టూ అనేక చట్టపరమైన చిక్కులు ఉన్నాయి. అజీజ్‌నగర్‌లోని సర్వే నంబర్ 177/33లో సుమారు 2.20 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఫామ్‌హౌస్ నిర్మించారు. ఈ భూమిని 2006లో రోహిత్‌రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి పేరుతో రిజిస్ట్రేషన్ అయినట్లు రికార్డుల్లో ఉంది. అయితే, ప్రభుత్వ 'భూభారతి' రికార్డుల్లో ఈ భూమి జంగయ్య అనే వ్యక్తి పేరు మీద ఉన్నట్లు గుర్తించారు. రిజిస్ట్రేషన్ అక్రమాలు. నిబంధనల ప్రకారం అసైన్డ్ భూమిని విక్రయించడం లేదా రిజిస్ట్రేషన్ చేయడం చట్టవిరుద్ధం. అసైన్డ్ భూమిపై రిజిస్ట్రేషన్ ఎలా జరిగింది. , దానికి సహకరించిన అధికారులు ఎవరు..? అనే కోణంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. పోలీసుల చర్యలుఈ కేసులో పోలీసులు అత్యంత వేగంగా చర్యలు తీసుకున్నారు. రోహిత్ రెడ్డిని కస్టడీలోకి తీసుకున్న తర్వాత, నేరుగా ఫామ్‌హౌస్‌కు తీసుకెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్, విచారణ చేపట్టనున్నట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న కార్యక్రమాలు, భూ అక్రమాలపై ఇప్పటికే రెవెన్యూ అధికారులకు పోలీసులు అధికారిక లేఖలు రాశారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో రోహిత్ రెడ్డి కీలక పాత్ర. గతంలో ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో రోహిత్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఆయన ఇప్పుడు వరుసగా చట్టపరమైన ఇబ్బందుల్లో చిక్కుకోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. అక్రమ నిర్మాణాలు, అసైన్డ్ భూముల ఆక్రమణలపై ప్రస్తుత ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోండటంతో ఈ కేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

# హైదరాబాద్ చుట్టూ ఐటీ గ్రిడ్ కొడంగల్‌లో మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్



తెలంగాణ ప్రభుత్వం 2026–27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. బడ్జెట్‌ను రూ.3,24, 234 కోట్లతో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో పారిశ్రామికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పరిశ్రమలు, ఐటీ శాఖకు ప్రాధాన్యమిచ్చింది. పరిశ్రమల శాఖకు మట్నత్తంగా రూ.3,490 కోట్లను, ఐటీ శాఖకు రూ.875 కోట్ల కేటాయింపులు చేసింది. దేశంలోని మొత్తం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లలో(జీసీసీల్లో) సుమారు 20 శాతం హైదరాబాద్‌లోనే ఉన్నాయని బడ్జెట్ ప్రసంగంలో భట్టి విక్కమార్క వెల్లడించారు. 2024–25లో 70కి పైగా కొత్త జీసీసీలు నగరంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ కంపెనీ హైదరాబాద్ నగగరంలో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను నెలకొల్పిందన్నారు. హైదరాబాద్ పశ్చిమ ప్రాంతానికే ఐటీ పరిమితం కాకుండా.. నగరం చుట్టూ విస్తరించడానికి గ్రిడ్(గ్రోత్ ఇన్ డిస్‌పెర్షన్) విధానాన్ని ప్రోత్సహిస్తున్ననట్లు వెల్లడించారు. ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాలకు టి–ఫైబర్ ద్వారా సురక్షితమైన హై–స్పీడ్ ఇంటర్నెట్ ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 424 మండలాల్లోని 8,888 గ్రామపంచాయతీలకు, 4,800 ప్రభుత్వ సంస్థలకు ఫైబర్ అనుసంధానం చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరాంతానికి 50 వేల ప్రభుత్వ సంస్థలకు ఈ సౌకర్యం కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఐటీ రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. తెలంగాణ ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకొని.. 9.39 లక్షల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర డేటా సెంటర్ ఆధునికీకరణ కోసం అదనంగా రూ.100 కోట్లను బడ్జెట్‌లో కేటాయించినట్లు చెప్పుకొచ్చారు. తెలంగాణ పశ్చిమ ప్రాంతంలోని కొడంగల్ మున్ముందు ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందనుందని అన్నారు. కొత్తగా నిర్మించనున్న రేడియల్ రోడ్–2 సమీపంలో భారీ ఇండస్ట్రియల్ పార్కుల కోసం భూములను సమీకరించనున్నామని చెప్పారు. కొడంగల్ మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్‌ను కూడా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టును వేగంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. 3,245 ఎకరాల విస్తీర్ణంలో జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ చిన్నతరహా పరిశ్రమలకు రూ.241.96 కోట్ల కేటాయించామన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న యూనిటీ మాల్‌కు రూ.173.16 కోట్లను, పారిశ్రామికాభివృద్ధి ప్రోత్సాహకాలకు మరో రూ.655 కోట్లను దాంతో పాటుగా హైదరాబాద్ నగరం మినహా మిగిలిన ఉమ్మడి 9 జిల్లాల్లో కొత్త పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి కోసం రూ.146.50 కోట్లను ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రతిపాదించిందని చెప్పుకొచ్చారు.

# హుజూరాబాద్ బీఆర్ఎస్‌లో సెగలు.. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతల తిరుగుబాటు



**హుజూరాబాద్, మార్చి 21:** హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్(దీ=ా) పార్టీలో అంతర్గత విభేదాలు భగ్గుమన్నాయి. గత కొంత కాలంగా కౌశిక్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు, వ్యవహారశైలిపై విసిగి పోయిన స్థానిక నేతలు, అనుచరులు త్వరలో పార్టీకి గుడ్ బై చెప్పబోతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే భవిష్యత్ కార్యాచరణపై జమ్మికుంటలో రహస్య సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో సుమారు వందమందికిపైగా పాల్గొన్నట్లు సమాచారం. ఈ పరిణామాలు నియోజకవర్గ రాజకీయాల్లో పెను సంచలనంగా మారాయి. శుక్రవారం రాత్రి జరిగిన రహస్య సమావేశంలో పలువురు నేతలు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహార శైలిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇటీవల కౌశిక్ రెడ్డి నిర్ణయాల వల్ల నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడే వారిని కాదని, తన సొంత అజెండాను అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరం కలిసికట్టుగా ఉండి పార్టీని, తమ రాజకీయ భవిష్యత్ ను కాపాడుకుంటామని తీర్మానించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ ముసలం కాస్త పార్టీ ఫిరాయింపుల వైపు దారితీసేలా కనిపిస్తోంది. ఇప్పటికే అసంతృప్తి నేతలు కొందరు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. త్వరలోనే జిల్లా మంత్రి సమక్షంలో భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు హస్తం గూటికి చేరే అవకాశం ఉందని అంటున్నారు. మరి ఈ వ్యవహారంపై గులాబీ బాస్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

# రంజాన్ పండగ వేళ తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక ప్రార్ధనలు



**హైదరాబాద్:** దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అల్లాహ్‌ను స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ రంజాన్ శోభ కనిపిస్తోంది. పవిత్ర దినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్, విజయవాడ, వరంగల్, విశాఖ సహా గ్రామగ్రామాన ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో వందలాది ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. అలాగే పాతబస్తీ, యనమలకుదురు ప్రాంతాల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థనల్లో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షుబ్లీ, టీడీపీ నేత నాగుల్ మీరా, బీజేపీ నేత సయ్యద్ బాషా, వైసీపీ నేత దేవినేని అవినాశ్ పాల్గొన్నారు. ఇక, హైదరాబాద్ నగరం సైతం రంజాన్ వేడుకలకు సిద్ధమైంది. ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు సిద్ధమవుతున్నారు ముస్లిం సోదరులు. చరిత్రాత్మక మక్కా మసీదులో రంజాన్ వేడుకలు (శనివారం) ఉదయం 10గంటలకు ప్రారంభంకానున్నాయి. మక్కా మసీదులో భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు ఈద్–ఉల్–ఫితర్ ప్రార్థనలు చేయనున్నారు. పాతబస్తీలో రద్దీని దృష్టిలో ఉంచుకుని మక్కా మసీదు పరిసరాల్లో వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. మక్కా మసీదులో ప్రత్యేక ఈద్ ప్రార్థనలు, భారీ ఇఫ్తార్ విందుల కోసం పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అలాగే మీరాలం ట్యాంక్ వద్ద ఉన్న ఈద్గాకు పెద్ద సంఖ్యలో ముస్లింలు చేరుకుంటున్నారు. మరికొద్దిసేపట్లో సామూహిక ప్రార్థనలు ప్రారంభం కానున్నాయి. మీరాలం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. లా అండ్ ఆర్డర్, క్విక్ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌లతో భద్రతను ఏర్పాటు చేశారు. రద్దీ నేపథ్యంలో మీరాలం పరిసర ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. ఈనెల 19న నెలవంక కనిపించకపోవడంతో భారతదేశంలో రంజాన్ పండుగ నేడు జరుపుకుంటున్నారు.

# హైదరాబాద్ సమోసాలు ఇలా తయారుచేస్తారా అమ్మ బాబోయ్



**హైదరాబాద్ :** బిర్యానీ ఎంత ఫేమస్సో.. ఇరానీ చాయ్, వేడివేడి సమోసా అంతే ఫేమస్. నగరవాసులు గరం గరం చాయ్‌తో పాటు వేడి వేడి సమోసాలను అమితంగా ఇష్టపడతారు. అయితే మీరు ఎంతో ఇష్టంగా ఆరగించే ఆ సమోసాలు ఎక్కడ తయారవుతున్నాయి వాటిలో వాడే పదార్థాలు ఎంతవరకు సురక్షితం అని ఎప్పుడైనా ఆలోచించారా జియాగూడలో ఒక సమోసా తయారీ కేంద్రాన్ని చూస్తే మీరు అవాక్కవ్వడమే కాదు. ఆ దృశ్యాలు చూస్తే 'యాక్.. తూ' అనకుండా ఉండలేరు. అపరిశుభ్రమైన వాతావరణం, కుళ్లిన పదార్థాలు, ప్రాణాలు తీసే కల్తీ నూనెతో తయారవుతున్న ఈ సమోసాల గుట్టును టాస్క్ ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలోని జియాగూడలో ఎటువంటి అనుమతులు లేకుండా అపరిశుభ్ర వాతావరణంలో సాగుతున్న ఒక భారీ సమోసా తయారీ యూనిట్‌పై హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్ (), టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. అబ్దుల్ రషీద్ అనే వ్యక్తి గత కొంతకాలంగా ఈ కేంద్రాన్ని నిర్వహిస్తుండగా.. విచారణలో తెలిసిన విషయాలు అధికారులను సైతం విస్మయానికి గురిచేశాయి. ఈ యూనిట్‌కు ఎటువంటి లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్, ఫైర్ సేఫ్టీ క్లియరెన్స్ లేదు. సమోసాల తయారీకి కుళ్లిన ఉడికించిన కోడిగుడ్లు, నాణ్యత లేని స్వీట్ కార్న్, నాసిరకం మైదా పిండిని వాడుతున్నట్లు గుర్తించారు. ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరమైన రీతిలో పదే పదే మరిగించిన నూనెనే వాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. దాంతో పాటు ఎటువంటి శుభ్రత లేకుండా సమోల మధ్యే నడుస్తూ అక్కడి పనివారు వాటిని తయారు చేయటాన్ని గుర్తించారు. ఈ దాడిలో రూ.5 లక్షల విలువైన కల్తీ ఆహార పదార్థాలు, యంత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వేల సంఖ్యలో తయారు చేసిన సమోసాలు, మైదా బస్తాలు, యంత్రాలు ఉన్నాయి. నిందితుడు అబ్దుల్ రషీద్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేశారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ సిటీ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఆహార పదార్థాల నాణ్యత విషయంలో పౌరులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా కల్తీ జరుగుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు.

# డిండి, వట్టెంకు సమాన ఎత్తులో నీరందించాలి




**రామగిరి, మార్చి 21 :** ఏదుల రిజర్వాయర్ నుండి డిండి, పాలమూరు–రంగారెడ్డి (వట్టెం) ప్రాజెక్టులకు ఎలాంటి వివక్ష లేకుండా ఒకే లెవల్‌లో నీటిని సరఫరా చేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండలోని మగ్దూం భవనంలో శనివారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల్లోని ఫ్లోరైడ్, కరువు పీడిత ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు నిర్మిస్తున్న పాలమూరు–రంగారెడ్డి (వట్టెం) ప్రాజెక్టుకు ఏదుల రిజర్వాయర్ నుండి 440 మీటర్ల ఎత్తు నుంచే నీటిని తరలించే అవకాశం కల్పిస్తుండగా, డిండి ప్రాజెక్ట్‌కు మాత్రం 436 మీటర్ల ఎత్తు నుండి నీటిని తీసుకునేలా నిబంధనలు విధించడం నల్లగొండ జిల్లాపై జరుగుతున్న అన్యాయమన్నారు. డిండి ప్రాజెక్టు విషయంలో నీటి పారుదల శాఖ ఈఎన్‌సీ, కొంతమంది ఇంజినీర్లు అమసరిస్తున్న ద్వంద వైఖరిపై ఆందోళన వ్యక్తం చేశారు.

## టీడీపీ కార్యకర్తల కుటుంబాలే లక్ష్యంగా రెచ్చిపోయిన వైసీపీ మూకలు

**అనంతపురం:** ఉరవకొండ మండలం రేణుమాకులపల్లెలో వైసీపీ సైకో మూకలు వీరంగం సృష్టించాయి. టీడీపీ కార్యకర్తల కుటుంబాలే లక్ష్య ంగా దాడులకు తెగపడ్డాయి. టీడీపీ కార్యకర్తల ఇళ్లల్లోకి చొరబడి మహిళలు, చిన్నారులపై విచక్షణారహితంగా దాడులకు పాల్పడ్డారు. ఉగాది పండుగ సమయంలో(శుక్రవారం రాత్రి) ఆనందంగా ఉన్న టీడీపీ కార్యకర్తల కుటుంబాలపై వైసీపీ సర్పంచ్ రామాంజనేయులు, అతని అనుచరులు విచక్షణా రహితంగా దాడి చేశారు. మహిళలు, చిన్నారలని చూడకుండా రెచ్చిపోయారు. ఇష్టమటచ్చినట్లు కొట్టి తీవ్రంగా గాయపరిచారు. వైసీపీ కార్యకర్తల దాడులకు అడ్డుపడిన స్థానిక మహిళలనూ చితకబాది కార్లు, ద్విచక్రవాహనాలను ధ్వంసం చేశారు. వారి దాడిలో పలువురు మహిళలు, చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. నలుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శుక్రవారం




రాత్రి నుంచి రేణుమాకులపల్లెలో పోలీసుల పికెటింగ్ కొనసాగుతోంది. దాడికి తెగపడిన సర్పంచ్ రామాంజనేయులుతోపాటు కొంత మంది అనుచరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరికొంతమంది వైసీపీ కార్యకర్తలు పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. పారిపోయిన నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పందించారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో వైసీపీ మూకల వీరంగంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలని చూడకుండా దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ పోలీసులను పయ్యావుల కేశవ్ ఆదేశించారు

## ఏఐతో శ్రీవారి దర్శనం మరింత సులభతరం

**తిరుమల:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమలలో సామాన్య భక్తుడిలా మారిపోయారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆయన తన కాన్వాయ్‌ను పక్కన పెట్టి, తిరుమల వీధుల్లో కాలినడకన తిరుగుతూ భక్తులతో ముఖాముఖి మాట్లాడారు. భక్తుల కష్టసుఖాలను, టీటీడీ అందిస్తున్న సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తిరుమల ప్రసాదం విశిష్టతను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రాధాన్యతని భక్తులతో అన్నారు. గతంతో పోలిస్తే లడ్డూ నాణ్యత, రుచి చాలా బాగుందని భక్తులు ముఖ్యమంత్రికి వివరించారు.

దర్శనం కోసం వేచి ఉండే సమయాన్ని మరింత తగ్గించేలా చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు ఈ సందర్భంగా సీఎంను కోరారు. భక్తుల విజ్ఞప్తిపై స్పందించిన చంద్రబాబు, శ్రీవారి దర్శనాన్ని మరింత సులభతరం చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతను వినియోగించబోతున్నామని వెల్లడించారు. టెక్నాలజీ సాయంతో క్యూ లైన్ల



నిర్వహణను క్రమబద్ధీకరించి, భక్తులకు తక్కువ సమయంలోనే స్వామివారి దర్శనం కలిగేలా టీటీడీ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. భక్తుల భద్రత, సౌకర్యాల పర్యవేక్షణ కోసం తిరుమలలో ఏర్పాటు చేసిన 'ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్' ప్రాధాన్యతను సీఎం వివరించారు. పారిశుద్ధ్యం నుంచి భద్రత వరకు ప్రతి అంశాన్ని ఈ వ్యవస్థ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటమే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు. మరోవైపు.. తిరుమల పర్యటనను ముగించుకొని రోడ్డు మార్గాన రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరారు మంత్రి లోకేష్, భువనేశ్వరి, దేవాన్ష్'వాటర్ అండ్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్' ప్రారంభించిన సీఎం.. తిరుమలలోని పిండి మర ప్రాంతంలో నూతనంగా నిర్మించిన 'వాటర్ అండ్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్' ను ప్రారంభించారు సీఎం చంద్రబాబు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో టీటీడీ ఈ ల్యాబ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది. సుమారు రూ.25 కోట్ల ఖర్చుతో అంతర్జాతీయ ప్రమాణాల ఇకు అనుగుణంగా దీనిని తీర్చిదిద్దారు. సుమారు 12 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో, రెండు అంతస్తుల్లో ఈ ల్యాబ్‌ను నిర్మించారు. ల్యాబ్‌లో సుమారు 50 రకాల అత్యాధునిక యంత్రాలను అమర్చారు, ఇవి ఆహార పదార్థాల్లోని అతి సూక్ష్మమైన లోపాలు కూడా గుర్తించగలవు. భక్తులకు అందించే అన్నప్రసాదాలు , లడ్డూ ప్రసాదాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, ఖీూూ×× నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, టీటీడీ చైర్మన్, ఈవోతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## టీడీపీలో విషాదం.. సీనియర్ నేత హనుమంతరాయ చౌదరి కన్నుమూత, పార్టీతో 40 ఏళ్ల అనుబంధం

**అనంతపురం జిల్లా :** టీడీపీలో విషాదం .. పార్టీ సీనియర్ నేత, అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి కన్నుమూశారు. కొంతకాలంగా గుండె, శ్వాస కోశ సంబంధిత సమస్యతో వంటి అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఆయన్ను అనంతపురం, హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్సపొందారు. అయితే శనివారం తెల్లవారుజామున ఆయన తుది శ్వాస విడిచారు. హనుమంతరాయ చౌదరి టీడీపీలో సీనియర్ నేతగా ఉన్నారు. చౌదరి మరణంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, టీడీపీ నేతలు సంతాపాన్ని తెలిపారు. ఆదివారం ఉదయం సొంత ఊరు ఎర్రంపల్లిలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.' టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి గారి మరణం బాధ కలిగించింది. పార్టీకి, ప్రజలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. నిబద్ధతతో ప్రజల కోసం పనిచేసిన నాయకుడిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారు. ఆయన మరణం పార్టీకి, కుటుంబ సభ్యులకు తీరని లోటు. ఈ సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు నా



ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను' అంటూ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు. హనుమంతరాయ చౌదరి కళ్యాణదుర్గం మండలం ఎర్రంపల్లి సర్పంచిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. ఆ తర్వాత టీడీపీ మండల పార్టీ అధ్యక్షులుగా, సింగల్ విండో అధ్యక్షులుగా వ్యవహరించారు. ఆయన 1998 నుంచి 2004 వరకు మార్కెట్ చైర్మన్‌గా పని చేశారు. అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులుగా, టీడీపీ రాష్ట్ర రైతువిభాగం అధ్యక్షుడిగా దాదాపు పదేళ్ళు (2000-2010) పదవిలో ఉన్నారు. 2014 ఎన్నికల్లో ఆయనకు టీడీపీ టికెట్ దక్కింది.. కళ్యాణదుర్గం నుంచి పోటీచేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అయితే 2019లో ఆయనకు టికెట్ దక్కలేదు.. అయినా సరే పార్టీలోనే కొనసాగారు. 2024 ఎన్నికల్లో తనకు కానీ, కుమారుడు మారుతి చౌదరికి కానీ టికెట్ ఇవ్వాలని టీడీపీ అధిష్టానాన్ని హనుమంతరాయ చౌదరి కోరారు.. కానీ వారికి పోటీచేసే అవకాశం దక్కలేదు. అమిలినేని సురేంద్రబాబుకు టీడీపీ కళ్యాణదుర్గం టికెట్ ఇవ్వగా.. ఆయన గెలిచారు. అయినా సరే హనుమంతరాయ చౌదరి టీడీపీలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడి పదవిలో ఉన్నారు. హనుమంతరాయ చౌదరికి (వీరేశ్ చౌదరి, మారుతిచౌదరి, ఉదయభాస్కర్ చౌదరి) ముగ్గురు కుమారులు ఉన్నారు.

## ఏపీలో ఐఏఎస్ ల బదిలీలు.. సీఆర్డీఏ కమిషనర్‌గా విజయరామరాజు, రెండు కొత్త జిల్లాలకు కలెక్టర్ల నియామకం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారుల్ని బదిలీ చేసింది. సీఆర్డీఏ కమిషనర్ కె కన్నబాబు బదిలీ అయ్యారు.. ఆయన్ను పౌరసరఫరాలశాఖ కమిషనర్‌గా నియమించారు. ఐఏఎస్ అధికారి కన్నబాబు 2025 జనవరిలో సీఆర్‌డీఏ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు.. సరిగ్గా 14 నెలల్లోనే ఆయన బదిలీ అయ్యారు. ప్రస్తుతం సౌరబ్ గౌర్ పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.. కన్నబాబును ఆ పోస్ట్‌కు బదిలీ చేయడంతో గౌర్‌ను రిలీవ్ చేసింది. ఏపీ ప్రభుత్వం సీఆర్డీఏ కమిషనర్‌గా వి విజయరామరాజును నియమించింది.. ఆయన పాఠశాల విద్య డైరెక్టర్‌గా ఉన్నారు. వీరితో పాటుగా రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన మార్కాపురం, పోలవరం జిల్లాలకు పూర్తిస్థాయిలో కలెక్టర్లను కూడా నియమించారు. మార్కాపురం జిల్లా కలెక్టర్‌గా మార్కెటింగ్ విభాగం డైరెక్టర్ ఎం విజయ సునీతను నియమించారు. పోలవరం జిల్లాకు కలెక్టర్‌గా ఆయుష్ విభాగం డైరెక్టర్ కొత్తమాసు దినేశ్‌కుమార్‌ను నియమించారు. ఏపీపీఎస్సీ కార్యదర్శి పట్టన్‌శెట్టి రవి సుభాష్‌కు మార్కెటింగ్ విభాగం డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యత అప్పగించింది ప్రభుత్వం. ఈ మేరకు




సీఎస్ జి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ ప్రభుత్వం అప్డేట్స్‌మరోవైపు ఏపీ ప్రభుత్వం దేవాదాయ ట్రైబ్యునల్ ఛైర్మన్‌గా రిటైర్డ్ జిల్లా జడ్జి ఎన్.నాగరాజుని నియమించింది. గత ట్రైబ్యునల్ ఛైర్మన్‌గా ఉన్న కేవీఎల్ హరినాథ్ 2024 అక్టోబరు 24న రాజీనామా చేశారు.. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది. తాజాగా నాగరాజును ఈ పోస్టులో నియమించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఐడీసీ (ఇండస్ట్రియల్ డెవలప్‌మెం ట్ కార్పొరేషన్) బోర్డు డైరెక్టర్‌ను నియమిం చింది. ఈ బోర్డులో సభ్యుడిగా ఉన్న భీమిశెట్టి మనోజ్‌కుమార్ రాజీనామా చేయగా.. ఆ తర్వాత ఏర్పడిన ఖాళీలో బిగినేపల్లి సందీప్‌ను నియమించడానికి ప్రభుత్వం అనుమతించింది. తాజాగా ఆయన నియామకానికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీలో ఉన్నత విద్యాశాఖ పునర్ వ్యవస్థీకరణకు సంబంధించి కీలక ఉత్తర్వులు జారీ అయ్యాయి. రెండో షెడ్యూల్‌ను సవరిస్తూ సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. కాలేజీ విద్య కమిషనరేట్‌ను ఉన్నత విద్య కమిషనరేట్‌గా మార్పు చేశారు.. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ పరిధిలోని సాంకేతిక విద్య కమిషనరేట్‌ను ఉన్నత విద్య కమిషనరేట్‌లో విలీనం చేసిన సంగతి తెలిసిందే.

## విమాన టికెట్ల ధరలపై కేంద్రం దృష్టి.. ప్రయాణికులకు ఉపశమనం కల్పిస్తాం

**విశాఖపట్నం, మార్చి 21:** పశ్చిమాసియా యుద్ధ పరిస్థితులు విమానయానరంగంపై ప్రభావం చూపుతున్నాయని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. విమాన టికెట్ల ధరల పెరుగుదల విషయంలో ప్రయాణికులపై భారం పడకుండా ఉండేలా చర్చిస్తున్నామని తెలిపారు. (శనివారం) విశాఖపట్నంలో రామ్మోహన్ నాయుడు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సరిహద్దుల విషయంలో చర్చలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం నిర్మాణం జరుగుతుందని. జీఎమ్‌ను నియమించారని అన్నారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌పై దృష్టి. కొత్తవలస - కిరండూల్(కేకే) రైల్వేలైన్ కోసం ఇంకా చర్చ జరుగుతోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. జగన్ హయాంలో రైల్వేజోన్ కార్యాలయ నిర్మాణానికి భూమి కేటాయించలేదని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దక్షిణ కోస్తా రైల్వే జోన్‌పై దృష్టి



సారించామని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టును జూన్ చివరి నాటికి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. విమానాశ్రయం ప్రారంభించే నాటికి రోడ్డు కనెక్టివిటీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సీఐఐ వార్షిక సమావేశంలో పాల్గొనటం ఆనందంగా ఉందని తెలిపారు. సీఐఐపై సీఎం చంద్రబాబుకు అపారమైన నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. విజన్ 2047 అమల్లో సీఐఐ ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు. మా ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెరిగింది. విశాఖ వేదికగా నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతమైందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెరిగిందని తెలిపారు. ఈనెల 23వ తేదీన మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేస్తున్నారని అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలో ప్రారంభం అవుతుందని తెలిపారు. అనేక పెద్ద సంస్థలు సీఎం చంద్రబాబుపై నమ్మకంతో రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయని వెల్లడించారు. సూపర్ సిక్స్ పథకాలకు ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందని తెలిపారు. ఉగాది రోజు జాబ్ క్యాలెండర్‌ను మంత్రి లోకేశ్ విడుదల చేశారని ప్రస్తావించారు. కూటమి హయాంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి జరుగుతుందని చెప్పుకొచ్చారు. జిల్లా, మండల స్థాయిలో సీఐఐ సదస్సులు నిర్వహించాలని రామ్మోహన్ నాయుడు సూచించారు.

## పిల్లల తిండిపై గరికపాటి సంచలన వ్యాఖ్యలు

**అమరావతి:** ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసిం హారావు ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పెను దుమారాన్ని రేపుతున్నాయి. ఒక ప్రసంగం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా భోజనం పెట్టడం, పుస్తకాలు, బట్టలు ఇవ్వడాన్ని తీవ్రం గా తప్పుబట్టారు. ఈ క్రమంలో ఆయన పాఠ శాలకు వచ్చే పిల్లలను "శోభనపు పెళ్ళికొడుకులతో" పోల్చడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. విద్యార్థులు చదువు కోసం కాకుండా కేవలం ఉచిత భోజనం కోసమే బడికి వస్తున్నారనే అర్థం వచ్చేలా ఆయన మాట్లాడటంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు తమకు కావాల్సిన వస్తువులను స్వయంగా సమకూర్చుకుంటేనే వారికి చదు వుపై శ్రద్ధ ఉంటుందని, ప్రభుత్వం ఇచ్చే కోడిగుడ్ల లెక్కలు చూసుకోవడానికే ఉపాధ్యా యుల సమయం సరిపోతోందని గరికపాటి చేసిన వ్యాఖ్యలు



అగ్నికి ఆజ్యం పోశాయి. దీనిపై సామాజిక మాధ్యమాల్లో స్పందించిన నెటిజన్లు, గరికపాటికి పేదరికంపై కనీస అవగాహన లేదని మండిపడుతున్నారు. కనీసం ఒక పూట తిండి దొరుకుతుందనే ఆశతో బడికి వచ్చే నిరుపేద చిన్నారులను అంత అమానవీయంగా పోల్చడం ఒక పండితుడికి తగదని పలువురు అభిప్రాయపడుతున్నారు. డ్రాపౌట్స్ తగ్గించడానికి, పోషకాహార లోపాన్ని నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన ఇలాంటి మంచి పథకాన్ని కించపరచడం గరికపాటి అజ్ఞానానికి నిదర్శనమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## మత్స్యకారులు ప్రతిష్ఠకి భంగం కలిగించే పనులు నేను ఎప్పుడూ చేయలేదు:

**నెల్లూరు:** తమిళనాడు బోట్ల విషయంలో తనపై సోషల్ మీడియాలో కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఎంపీ బీద మస్తాన్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమిళనాడు బోట్ల యజమానులు, ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల మధ్య నడుస్తున్న వివాదంపై నేను ఏ అధికారితోనూ, గ్రామస్థులతో మాట్లాడలేదని స్పష్టం చేశారు. (శనివారం) నెల్లూరు జిల్లాలో ఎంపీ బీద మస్తాన్ రావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు మత్స్యకారుల వివదాన్ని పరిష్కరిచాలని చేస్తున్న పోరాటానికి, ప్రయత్నాలు చేస్తున్నాయని ఎంపీ బీద మస్తాన్ రావు పేర్కొన్నారు. ఈ విషయంలో తాను కలగజేసుకోవడం లేదని క్లారిటీ ఇచ్చారు. ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని సీఎం చంద్రబాబుని కోరానని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజిన్ దృష్టికి ఈ విషయాన్ని తాను తీసుకెళ్తానని చెప్పుకొచ్చారు. మత్స్యకారులకి నిరంతరం సేవ చేసే తనపై అసత్య ప్రచారాలు సాగడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తన జీవితంలో మత్స్యకారులు, మత్స్యకార గ్రామాల ప్రతిష్ఠకి భంగం కలిగించే పనులు తాను



## ఎమ్మెల్యే వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో మంటలు.. పూర్తిగా దగ్ధం!

**జయనగరం జిల్లా :** ఏపీలోని విజయనగరం జిల్లాలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. రామభద్రాపురం మండలం తారాపురం వద్ద బస్సులో నుంచి మంటలు చెలరేగాయి. దీంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. భువనేశ్వర్ నుంచి మల్కాన్‌గిరి వెళ్తుండగా వెనుక టైర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బస్సు వెనుక టైర్ పేలి మంటలు అంటుకోవడంతో అప్రమత్తమైన డ్రైవర్.. వెంటనే ప్రయా ణికులను దించేశాడు. దీంతో



పెను ప్రమాదం తప్పింది. ఘటన సమయంలో బస్సులో మొత్తం 42 మంది ప్రయాణికులు ఉండగా.. ఎవరికీ ఏ గాయం కాలేదు. అయితే బస్సు మాత్రం పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో ఒడిశాకు చెందిన ఒక ఎమ్మెల్యే కూడా ప్రయాణం చేస్తున్నట్లు సమాచారం. కాగా, బస్సు ప్రమాదం గురించి సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఇక పోలీసులు కూడా ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ప్రయాణికులను ప్రత్యామ్నయ మార్గాల్లో గమ్యస్థానాలకు పంపించేశారు.

# ఉప్పల్‌లో అభిషేక్ శర్మ ఊచకోత!

**• సీజన్ ప్రారంభానికి ముందే సిక్సర్ల వర్షం**



ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందే సన్‌రైజర్స్ హైదరాబాద్ వైస్ కెప్టెన్, విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికగా శనివారం జరిగిన ఇంట్రా స్క్వాడ్ ప్రాక్టీస్ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ 42 బంతుల్లో 94 పరుగులు చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో కలిసిన అభిషేక్ శర్మ.. శనివారం సాయంత్రం నిర్వహించిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్-ఏ తరపున బరిలోకి దిగాడు. తొలి బంతి నుంచే దూకుడుగా ఆడిన అభిషేక్ శర్మ 42 బంతుల్లో 94 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అభిషేక్ శర్మతో పాటు హెన్రీచ్ క్లాసెన్(31 బంతుల్లో 49), సలిల్ అరోరా (16 బంతుల్లో 47)రాణించారు. కెప్టెన్ ఇషాన్ కిషన్ మాత్రం 15 బంతుల్లో 18 పరుగులు చేసి వెనుదిరిగాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ -ఏ టీమ్ 9 వికెట్లకు 253 పరుగుల భారీ స్కోర్ చేసింది. సన్‌రైజర్స్-బీ బౌలర్లలో జయదేవ్ ఉనాద్కత్ (5/48) ఐదు వికెట్లతో సత్తా చాటగా.. నితీష్ రెడ్డి(3/32) మూడు వికెట్లు తీసాడు. బ్రైడన్ కార్స్‌కు ఒక వికెట్ దక్కింది. సన్‌రైజర్స్ -బీ టీమ్ తరపున కూడా అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్‌లు ఓపెనర్లుగా బరిలోకి దిగారు. హర్షల్ పటేల్ బౌలింగ్‌లో ఇషాన్ కిషన్ 10 పరుగులే చేసి నితీష్ కుమార్ రెడ్డికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. రెండోసారి బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ నిరాశపర్చాడు. రెండు భారీ సిక్స్‌లు బాది ప్రఫుల్ హింగే బౌలింగ్‌లో కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. మార్చి 28న డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. మోకాలి గాయంతో ఆరంభ మ్యాచ్‌లకు ప్యాట్ కమిన్స్ దూరమయ్యాడు. దాంతో ఇషాన్ కిషన్‌కు తాత్కలిక కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు.

# యశ్ దయాల్‌పై ఆర్‌సీబీ వేటు..?

ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మైనర్ బాలికపై అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న తమ లెఫ్టార్మ్ పేసర్ యశ్ దయాల్‌పై వేటు వేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వ్యవహారంపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ అతన్ని జట్టుకు దూరంగా ఉంచారనే విషయం మాత్రం స్పష్టమవుతోంది. అప్‌కమింగ్ ఐపీఎల్ 2026 సీజన్‌కు ఇంకా వారం రోజుల సమయం మాత్రమే ఉండగా.. యశ్ దయాల్ ఇంకా ఆర్‌సీబీ ప్రాక్టీస్ క్యాంప్‌లో పాల్గొనలేదు. టీమ్ బస్సుపై కూడా యశ్ దయాల్ మినహా జట్టులోని ఆటగాళ్లందరి ఫొటోలు ఉండటం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనపై ఐదేళ్లుగా అత్యాచారం చేస్తున్నాడని ఓ యువతి యశ్ దయాల్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసు విషయం వెలుగులోకి వచ్చిన కొద్ది రోజులకే మరో అమ్మాయి కూడా తనను అత్యాచారం చేశాడని పోలీసులను ఆశ్రయించింది. ఆమె వయసు 17 ఏళ్లే కావడంతో పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసుల నేపథ్యంలోనే యశ్ దయాల్‌పై ఆర్‌సీబీ వేటు వేసినట్లు అర్థమవుతుంది. అతని



స్థానంలో ఉమేశ్ యాదవ్‌ను తీసుకోవాలని టీమ్‌మేనేజ్‌మెంట్ ఆలోచిస్తున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. అయితే అతనికి కొన్ని ఫిట్‌నెస్ సమస్యలు ఉన్నాయని, దాంతోనే యశ్ దయాల్‌కు ప్రత్యామ్నాయ ప్లేయర్ ఎవరా? అనేది ఆర్‌సీబీ తేల్చుకోలేకపోతుందంట. అత్యాచారం కేసులో అరెస్టు అయి బెయిల్‌పై బయటకు వచ్చిన యశ్ దయాల్.. గత నెల సీక్రెట్‌గా పెళ్లి చేసుకున్నాడు. ఫిబ్రవరి 4న నోయిడాలో పెళ్లి చేసుకున్నట్టు వార్తలు వచ్చాయి. వధూవరుల కుటుంబ సభ్యులతో పాటు అతి కొద్ది మంది బంధుమిత్రులు మాత్రమే ఈ పెళ్లికి హాజరయ్యారు. యశ్ దయాల్ పెళ్లికి క్రికెటర్లు ఎవ్వరూ హాజరుకాలేదు. యశ్ దయాల్.. తన పెళ్లి గురించి ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ అతని భార్య శ్వేతా పుందిర్ ఇన్‌స్టా రీల్ ద్వారా తమ పెళ్లి విసయాన్ని బయటపెట్టింది. సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్ అయిన శ్వేతా పుందిర్‌కి ఇన్‌స్టాగ్రామ్‌లో సుమారు 6 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. అలాగే ఇంటర్నేషనల్ లెజెండ్స్ లీగ్‌లో బ్రాడ్ కాస్టర్‌గా కూడా ఆమె వ్యవహరించింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీ విజేతగా నిలవడంలో యశ్ దయాల్ 13 వికెట్లతో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ తరపున బరిలోకి దిగిన యశ్ దయాల్.. రింకూ సింగ్ ధాటికి వరుసగా ఒకే ఓవర్‌లో 5 సిక్సర్లు సమర్పించుకున్నాడు. ఈ మ్యాచ్ తర్వాత తీవ్ర డిప్రెషన్‌కు గురైన యశ్ దయాల్ కొన్నాళ్లు ఆటకు దూరంగా ఉన్నాడు.ఐపీఎల్ 2024 సీజన్‌లో యశ్ దయాల్‌ను ఆర్‌సీబీ రూ.3.2 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేయగా.. అతను 15 వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. దాంతో ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు రూ.5 కోట్లకు యశ్ దయాల్‌ను రిటైన్ చేసుకుంది. ఆట పరంగా యశ్ దయాల్ తిరుగులేదు. కానీ అనవసర కేసులతో తన కెరీర్‌ను నాశనం చేసుకున్నాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

# సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు భారీ ఎదురుదెబ్బ

**• విదేశీ ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ దూరం**



ఈ మార్చి 28న ఐపీఎల్ 2026 ప్రారంభం కానుంది. ఈ క్రమంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. విదేశీ ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ ఐపీఎల్ 2026 సీజన్ నుంచి తప్పుకున్నాడు. గాయం కారణంగా జాక్ ఈ ఐపీఎల్ సీజన్ మొత్తం దూరంగా ఉండబోతున్నాడు. ఇప్పటికే వెన్ను నొప్పి కారణంగా పాట్ కమిన్స్ కొన్ని మ్యాచులకు దూరంగా ఉండనున్న సంగతి తెలిసిందే. అయితే.. గాయం కారణంగా జాక్ ఈ సీజన్ మొత్తం దూరం కావాల్సి వచ్చింది. ఈ సీజన్‌లో హైదరాబాద్ శిబిరంలో గాయపడిన రెండవ క్రికెటర్‌గా ఎడ్వర్డ్స్ నిలిచాడు. కెప్టెన్ కమిన్స్ ఇప్పుడిప్పుడే వెన్నునొప్పి నుంచి కోలుకుంటున్నాడు. ఈ సీజన్‌లోని మొదటి కొన్ని మ్యాచ్‌లకు కమిన్స్ దూరంగా ఉండనున్నాడు. దీంతో ఇషాన్ కిషన్ జట్టుకు నాయకత్వం వహించనుండగా, అభిషేక్ శర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇదిలా ఉండగా.. మార్చి 19న ముగ్గురు క్రికెటర్లు ఈ సీజన్ నుంచి వైదొలిగారు. ఈ జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ ఆటగాడు నాథన్ ఎల్లిస్, రాజస్థాన్ రాయల్స్ నుంచి సామ్ కర్రన్ ఉన్నారు. పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేసిన లాకీ ఫెర్గూసన్ సైతం కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో ఈ సీజన్‌కు దురమయ్యాడు. పోటీ నుంచి ఎల్లిస్ నిష్క్రమణను సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ ఇప్పటికే ధృవీకరించారు. అతని స్థానంలో మరొకరి కోసం ఫ్రాంచైజీ ప్రస్తుతం అన్వేషిస్తోందని పేర్కొన్నారు. ఒట్టోనీల్ బార్ట్‌మన్ పాకిస్థాన్ సూపర్ లీగ్ ఒప్పందం నుంచి వైదొలగడానికి సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అతడిని తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ ప్రస్తుతం ఒక విదేశీ ఆల్ రౌండర్ కోసం అన్వేషిస్తున్నాయి.

# భారత క్రికెట్ జట్టు బిజీ షెడ్యూల్స్



క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ మార్చి 28న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బరిలోకి దిగనుందని తెలిసిందే. అయితే ఐపీఎల్ సీజన్ ముగిసిన వెంటనే భారత జట్టు ఏమాత్రం విరామం లేకుండా అంతర్జాతీయ సిరీస్‌లతో బిజీగా గడపనుంది. బిసిసిఐ టీమ్ ఇండియా ఐర్లాండ్ పర్యటన షెడ్యూల్‌ను తాజాగా విడుదల చేసింది. ఐపీఎల్ ముగిసిన తర్వాత భారత్ వరుసగా అఫ్గానిస్థాన్, ఐర్లాండ్, ఇంగ్లాండ్ జట్లతో సిరీస్‌లు ఆడనుంది. దాదాపు మూడేళ్ల విరామం తర్వాత ఇండియా టీం ఐర్లాండ్ పర్యటనకు వెళ్తోంది. గతంలో 2018, 2022, చివరగా 2023లో భారత్ అక్కడ పర్యటించింది. తాజాగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 26, 28 తేదీల్లో బెల్ఫాస్ట్ వేదికగా రెండు టీ20 మ్యాచ్‌లలో ఐర్లాండ్, టీమిండియా తలపడనున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇప్పటికే టీ20, టెస్టు ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. కనుక వారు ఐర్లాండ్ సిరీస్‌లో ఆడరు. అయితే ఐర్లాండ్ పర్యటనకు ముందు జూన్ 6 నుండి 20 వరకు అఫ్గానిస్థాన్‌తో జరగనున్న ఒక టెస్ట్, మూడు వన్డేల సిరీస్ ఉంది. అఫ్గాన్‌తో జరగనున్న వన్డే సిరీస్ లో రోహిత్, కోహ్లీలు మైదానంలోకి సందడి చేయనున్నారు. ఈ సిరీస్ తో స్టార్ బ్యాటర్లు తమ అభిమానులతో పాటు భారత క్రికెట్ అభిమానుల కోసం క్రీజులో నిలిచి పరుగుల వరద పారించనున్నారు. అఫ్గానిస్థాన్, ఐర్లాండ్ జట్లతో సిరీస్‌ల అనంతరం, టీమ్ ఇండియా నేరుగా ఇంగ్లాండ్ పర్యటనకు బయలుదేరుతుంది. జూలై 1 నుండి 19వ తేదీ వరకు ఇంగ్లాండ్‌లో 5 టీ20లు, మూడు వన్డేలలో భారత్, ఇంగ్లాండ్ తలపడనున్నాయి. మొత్తానికి ఐపీఎల్ 2026 ముగిసిన తర్వాత భారత క్రికెట్ జట్టు వరుస సిరీస్‌లతో బిజీబిజీగా గడపనుంది. ఈ మేరకు భారత క్రికెట్ బోర్డ్ బీసీసీఐ టీమిండియా వరుస సిరీస్ షెడ్యూల్స్ ప్రకటిస్తోంది.





# ఐపీఎల్‌లో కోహ్లీ-గేల్ బెస్ట్ ఓపెనింగ్ పార్టనర్‌షిప్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 త్వరలో ప్రారంభం కానుంది. టాటా ఐపీఎల్ 2026 2026 మార్చి 28 నుంచి ప్రారంభం కానుంది. దీంతో ఇప్పటి నుంచే టోర్నమెంట్‌పై ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా లీగ్‌లో బెస్ట్ ఓపెనింగ్ జోడీల గురించి ప్రస్తావన వస్తే.. ఎవరెవరి పేర్లు చెప్పాలో తెలిపాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మాజీ కెప్టెన్ ఫాఫ్ డు ప్లెసిస్. ఐపీఎల్ చరిత్రలోనే 8 బెస్ట్ ఓపెనింగ్ పార్టనర్‌షిప్ జోడీలకు ర్యాంకులు ఇచ్చాడు.ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు జరిగిన ఒక కార్యక్రమంలో ఫాఫ్ డు ప్లెసిస్ ఈ ర్యాంకింగ్స్ ప్రకటించాడు. ఇందులో గౌతమ్ గంభీర్ - రాబిన్ ఉతప్ప జోడీకి ఫస్ట్ ర్యాంక్ ఇవ్వడం విశేషం. వీరిద్దరూ కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడుతూ 39 ఇన్నింగ్స్‌ల్లో 1,478 పరుగులు చేశారు. ఇక రెండో స్థానంలో ముంబై ఇండియన్స్‌కు చెందిన రోహిత్ శర్మ - ఇషాన్ కిషన్ జోడీని ఎంపిక చేశాడు. వీరిద్దరూ కలిసి 43 ఇన్నింగ్స్‌ల్లో 1,547 పరుగులు సాధించారు. విరాట్ కోహ్లీ , క్రిస్ గేల్ జోడీకి డు ప్లెసిస్ మూడో ర్యాంక్ ఇచ్చాడు. వీరిద్దరూ కేవలం 28 ఇన్నింగ్స్‌ల్లోనే 1,210 పరుగులు చేశారు. వీరి యావరేజ్ 46.53గా ఉండటం విశేషం. అంతకంటే ముఖ్యమైన విషయం ఏమిటంటే.. వీరిద్దరూ కలిసి ఐపీఎల్‌లో నాలుగు సెంచరీ పార్టనర్‌షిప్‌లు నెలకొల్పారు. ఒకానొక దశలో వీరిని చూసి బౌలర్లు వణికిపోయేవారు. ఆర్సీబీకి డు ప్లెసిస్ కెప్టెన్‌గా చేసినా సరే.. కోహ్లీ- గేల్ జోడీకి అతడు మూడో ర్యాంక్ ఇవ్వడం విశేషం. బెస్ట్ ఐపీఎల్ ఓపెనర్స్ లిస్టులో మురళీ విజయ్ - మైకేల్ హస్సీ (జూఖ) కి డు ప్లెసిస్ 4వ ర్యాంక్ ఇచ్చాడు. 2011లో చెన్నై టైటిల్ గెలవడంలో వీరి పాత్ర చాలా ఉంది. వీరిద్దరూ కలిసి 1,360 పరుగులు చేశారు. తనతో కలిసి కోహ్లీ ఆడిన ఓపెనింగ్ జోడీకి డు ప్లెసిస్ 5వ స్థానం ఇచ్చారు. వీరిద్దరూ 2023లో ఒక్క సీజన్‌లోనే 939 పరుగులు చేసి రికార్డు సృష్టించారు. మొత్తం మీద 1,890 పరుగులు సాధించి ఆల్-టైమ్ రెండో స్థానంలో ఉన్నారు. ఐపీఎల్ చరిత్రలో 2,000 కంటే ఎక్కువ పరుగులు చేసిన ఏకైక ఓపెనింగ్ పార్టనర్‌షిప్ డేవిడ్ వార్నర్ - శిఖర్ ధావన్ మాత్రమే. అయినప్పటికీ డు ప్లెసిస్ వీరికి 8వ స్థానం ఇవ్వడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అలాగే ఫాఫ్ , రుతురాజ్ గైక్వాడ్ జోడీ కేవలం 19 ఇన్నింగ్స్‌ల్లోనే 884 పరుగులు చేసి 46.52 యావరేజ్ సాధించారు. మొత్తానికి డు ప్లెసిస్ నిలకడ కంటే మ్యాచ్‌ను గెలిపించే ప్రభావం చూపే జోడీలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపిస్తోంది. గౌతమ్ గంభీర్ - రాబిన్ ఉతప్ప మధ్య ఉన్న అవగాహన వల్లే కేకేఆర్ రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిందని ఈ సౌతాఫ్రికా బ్యాటర్ విశ్లేషించాడు.

# కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు వరుస షాకులు

## ఫాస్ట్ బౌలర్ ఆకాష్‌దీప్ జట్టుకు దూరం

ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభానికి ముందే కోల్‌కతా నైట్ రైడర్స్ (జట్టుకు వరుస షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే స్టార్ బౌలర్ హర్షిత్ రాణా గాయం కారణంగా టోర్నీకి దూరం కాగా, ఇప్పుడు మరో కీలక ఫాస్ట్ బౌలర్ ఆకాష్‌దీప్ కూడా జట్టుకు అందుబాటులో ఉండటం లేదని ఇండియా టూడే కథనం పేర్కొంది. వరుసగా ఇద్దరు ప్రధాన పేసర్లు దూరం కావడంతో కేకేఆర్ యాజమాన్యం తీవ్ర ఆందోళనలో పడింది. టోర్నీ మొదలవ్వడానికి కొన్ని రోజుల సమయం మాత్రమే ఉండటంతో జట్టు బౌలింగ్ విభాగం బలహీనపడే అవకాశం ఉంది. ప్రత్యామ్నాయ ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీ వేట మొదలుపెట్టింది. గతేడాది అద్భుత ప్రదర్శన చేసిన ఈ పేసర్లు లేకపోవడం జట్టు వ్యూహాలపై ప్రభావం చూపుతుంది. దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్న ప్రతిభావంతులైన యువ బౌలర్లను లేదా అమ్ముడుపోని విదేశీ ఆటగాళ్లను తీసుకోవాలని టీమ్ మేనేజ్‌మెంట్ ఆలోచిస్తోంది. ఈ పరిస్థితుల్లో కొత్త ఆటగాడు జట్టులో ఎంత త్వరగా ఇమిడిపోతాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రెండో పేసర్ కూడా దూరం కావడంతో కేకేఆర్ బౌలింగ్ లైనప్ ఒక్కసారిగా తలకిందులైంది. ప్రాక్టీస్ సెషన్ల సమయంలో ఈ బౌలర్ గాయపడినట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ పరీక్షల్లో విఫలం కావడంతో వైద్య బృందం అతనికి విశ్రాంతి అవసరమని సూచించింది. కేకేఆర్ జట్టుకు గతంలో బౌలింగ్ ప్రధాన బలంగా ఉండేది. ఇప్పుడు ఆ విభాగంలోనే ఖాళీలు ఏర్పడటం అభిమానులను కలవరపెడుతోంది. మెగా వేలంలో కొనుగోలు చేసిన ప్రధాన అస్త్రాలు ఇలా చేజారిపోవడం వల్ల కెప్టెన్ కూడా కొత్త ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి వస్తోంది. నెట్ బౌలర్ల నుండి ఎవరినైనా ప్రధాన జట్టులోకి తీసుకునే అవకాశం ఉందేమో అని కూడా పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, బీసీసీఐ నిబంధనల మేరకు కేకేఆర్ ఫ్రాంచైజీ త్వరలోనే అధికారికంగా రీప్లేస్‌మెంట్ (ప్రత్యామ్నాయ ఆటగాడి) పేరును ప్రకటించనుంది. దేశవాళీ టోర్నీల్లో వేగంగా బౌలింగ్ చేసే కుర్రాళ్లపై సెలెక్టర్లు కన్నేశారు. ఐపీఎల్ వంటి పెద్ద వేదికపై ఒత్తిడిని తట్టుకోగల ఆటగాడి కోసం వెతుకుతున్నారు. ఒకవేళ సరైన బౌలర్ దొరకకపోతే జట్టులోని స్పిన్నర్లపై ఎక్కువ భారం పడే అవకాశం ఉంది. రాబోయే మ్యాచ్‌లకు ముందే కొత్త బౌలర్ జట్టుతో చేరి శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది. ఇతర జట్లు కూడా తమ బౌలింగ్ విభాగాలను బలోపేతం చేసుకుంటున్న తరుణంలో, కేకేఆర్ తీసుకునే నిర్ణయం వారి ప్లేఆఫ్ అవకాశాలను నిర్ణయిస్తుంది.



## నా ఆస్కార్ కల.. త్రివిక్రమ్‌తోనే సాధ్యం: థమన్

టాలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. థమన్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. భవిష్యత్తులో తాను కచ్చితంగా ఆస్కార్ అవార్డు సాధిస్తానని, అది కూడా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలోనే సాధ్యమవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన థమన్... ఏఆర్ రెహమాన్ 'స్లమ్‌డాగ్ మిలియనీర్'తో ఆస్కార్ గెలిచి దారి చూపారని, ఆ తర్వాత రాజమౌళి, కీరవాణి 'ఆర్ఆర్ఆర్'తో దాన్ని మన ముందుకు తీసుకొచ్చారని అన్నారు. వారి స్ఫూర్తితోనే తాను కూడా ఆస్కార్ వేదికపై నిలబడాలని కల కంటున్నట్లు తెలిపారు. త్రివిక్రమ్ ఆలోచనా విధానానికి, ఆయన కథలకు ఆస్కార్ స్థాయి ఉందని ప్రశంసించారు. ముఖ్యంగా త్రివిక్రమ్ వద్ద వందేళ్లపాటు గుర్తుండిపోయేలా ఓ అద్భుతమైన 'రామాయణం' స్క్రిప్ట్ సిద్ధంగా ఉందని, ఆ సినిమాతో తమ ఆస్కార్ కల నెరవేరుతుందనే నమ్మకాన్ని థమన్ వ్యక్తం చేశారు. అయితే, ఆయన వ్యాఖ్యలపై నెటిజన్ల నుంచి భిన్న స్పందనలు వస్తున్నాయి. ఆయన ఆత్మవిశ్వాసాన్ని కొందరు మెచ్చుకుంటుంటే, మరికొందరు మాత్రం అతిశయోక్తి అంటూ సెటైర్లు వేస్తున్నారు. దీంతో ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. త్రివిక్రమ్‌ను తన గురువుగా భావించే థమన్, ఆయనతో కలిసి తన కలను నిజం చేసుకుంటారో లేదో కాలమే నిర్ణయించాలి.





## 'శంబాల' టీమ్‌తో సందీప్ కిషన్ కొత్త చిత్రం...

### పాన్ ఇండియా స్థాయిలో మూవీ

యంగ్ హీరో సందీప్ కిషన్ తన తదుపరి చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. తన కెరీర్‌లో 33వ సినిమాగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కు (చూఖ33) 'శంబాల' ఫేమ్ యుగంధర్ ముని దర్శకత్వం వహించనున్నారు. సూపర్‌హిట్ చిత్రం 'శంబాల'ను నిర్మించిన షైనింగ్ పిక్చర్స్ సంస్థ ఈ మైథలాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ చిత్రాన్ని నిర్మించనుంది. ఈ విషయాన్ని సందీప్ కిషన్ శనివారం తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. "సింహాలు, తోడేళ్లు, రాజులు, కత్తులతో మన పురాణాల్లోకి ఒక సాహసోపేత ప్రయాణం" అంటూ సందీప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమాపై ఆసక్తిని రేపుతోంది. ఒకవైపు గర్జిస్తున్న సింహం, మరోవైపు తోడేలు, వాటి మధ్యలో నేలపై పాతిన కత్తితో ఈ పోస్టర్‌ను డిజైన్ చేశారు. "కొన్ని యుద్ధాలు ఎప్పటికీ ముగియవు. కొందరు రాజులు ఎప్పటికీ చనిపోరు" అనే ట్యాగ్‌లైన్ సినిమా కథాంశంపై అంచనాలను పెంచుతోంది. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల చేయనున్నారు. ఇదిలా ఉండగా, సందీప్ కిషన్ ప్రస్తుతం పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. వాటిలో 'సిగ్మా' ఒకటి. ప్రముఖ తమిళ నటుడు విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతుండటంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. యాక్షన్-అడ్వెంచర్ కామెడీగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో సందీప్ సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. నిధి వేట నేపథ్యంలో సాగే ఈ కథలో కేథరిన్ ట్రెసా ఓ ప్రత్యేక గీతంలో కనిపించనుంది.




## మళ్లీ మేకప్ వేసుకోవడానికి రెడీ

మెగా ఫ్యామిలీ నుంచి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నిహారిక కొణిదెల ఇప్పుడు ఫుల్ జోష్‌లో ఉన్నారు. 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' బ్యానర్‌పై ఆమె నిర్మించిన 'కమిటీ కుర్రాళ్ళ' భారీ విజయం సాధించడంతో, ఇప్పుడు తన తదుపరి చిత్రం 'రాకాస'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు. సంగీత్ శోభన్ హీరోగా నటించిన ఈ చిత్రంపై నిహారిక ధీమాగా ఉన్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 3న థియేటర్లలో సందడి చేయనుంది. ఇది ఒక 'హర్రర్ కామెడీ ప్లస్ ఫాంటసీ' జానర్‌లో తెరకెక్కిన సినిమా. కుటుంబ సభ్యులందరూ కలిసి చూసేలా క్లీన్ ఎంటర్‌టైనర్‌గా దీనిని రూపొందించామని నిహారిక తెలిపారు. ఇప్పటికే సంగీత్ శోభన్‌తో 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' వంటి హిట్ వెబ్ సిరీస్ నిహారిక నిర్మించారు. ఇప్పుడు అదే కాంబోలో సినిమాతో వస్తుండటం విశేషం. ప్రస్తుతం నటనకు దూరంగా ఉన్న నిహారిక, మళ్ళీ మేకప్ వేసుకోవాలని నిర్ణయించుకున్నారు. తాజాగా ప్రమోషన్లలో ఆమె మాట్లాడుతూ తన సెకండ్ ఇన్నింగ్స్ గురించి క్లారిటీ ఇచ్చారు. గత కొంతకాలంగా అనేక కథలు వింటున్నానని, అందులో కొన్ని స్క్రిప్ట్స్ తనకు బాగా నచ్చాయని చెప్పారు. అన్నీ కుదిరితే 2027లో మళ్ళీ హీరోయిన్‌గా వెండితెరపై కనిపించే అవకాశం ఉందని ఈ మెగా ముద్దుగుమ్మ వెల్లడించారు.




## 'వంద దేవుళ్లు' చిత్రం ఫస్ట్ లుక్ విడుదల చేసిన మంచు విష్ణు

కోలీవుడ్ హీరో విజయ్ ఆంటోని నటిస్తున్న తాజా చిత్రం 'వంద దేవుళ్లు'. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ప్రముఖ నటుడు మంచు విష్ణు తన సోషల్ మీడియా ఖాతా ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ ఫస్ట్ లుక్‌ను పంచుకుంటూ మంచు విష్ణు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నిజమైన భావోద్వేగాలు, కుటుంబం చుట్టూ సాగే ప్రయాణం ఇది. వారు జీవించిన జీవితమే ఈ కథ. 'వంద దేవుళ్లు' ఫస్ట్ లుక్ విడుదల చేయడం సంతోషంగా ఉంది. ఈ లుక్ చాలా ఇంటెన్స్‌గా, హృద్యంగా ఉంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ చిత్రాన్ని 'ఫ్యామిలీ బయోపిక్' అని అభివర్ణించారు.

ఈ సందర్భంగా కథానాయకుడు విజయ్ ఆంటోని, దర్శకుడు శశి, నటి శ్వాసికతో పాటు చిత్ర యూనిట్ మొత్తానికి ఆయన తన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుతం ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. విభిన్నమైన కథాంశాలతో అలరించే విజయ్ ఆంటోని, ఈసారి కూడా ఒక ఆసక్తికరమైన చిత్రంతో రాబోతున్నారని ఈ లుక్ స్పష్టం చేస్తోంది.

## గ్లామర్‌కు న్యూ డెఫినిషన్ ఇచ్చిన కాజల్

భారతీయ సినీ రంగంలో తన అందం, అభినయం, స్థిరమైన కెరీర్‌తో ప్రత్యేక గుర్తింపు పొందిన నటి కాజల్ అగర్వాల్. పెళ్లి, మాతృత్వం తర్వాత కూడా తన ఫిట్‌నెస్ మరియు గ్లామర్‌ను నిలబెట్టుకుంటూ కాజల్ తన అందం పరంగా చూపిస్తున్న మార్పు అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. ఆల్రెడీ 40ల్లోకి అడుగుపెట్టిన కాజల్, నాలుగేళ్ల కుమారుడికి తల్లిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ కూడా తన ఆరోగ్యంపై క్రమశిక్షణతో శ్రద్ధ పెట్టారు. ఫిట్‌నెస్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టి బరువు తగ్గి మరింత స్లిమ్‌గా, కాన్ఫిడెంట్‌గా కనిపిస్తున్నారు. ఆమె ప్రతి కొత్త పబ్లిక్ అపియరెన్స్ ఈ కృషికి నిదర్శనంగా నిలుస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తనకు సంబంధించిన అప్డేట్స్ ను ఎప్పటికప్పుడు ఫాలోవర్లతో పంచుకునే కాజల్ అగర్వాల్ తాజాగా కొన్ని ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేశారు. ఈ ఫోటోల్లో కాజల్ సాఫ్ట్ న్యూడ్ టోన్ డ్రెస్‌లో ఎంతో ఎలిగెంట్‌గా కనిపించారు. ఆమె లుక్ కు తాను ధరించిన స్లీవ్‌లెస్, హై-నెక్ డిజైన్ మరింత క్లాసీ టచ్ ను ఇచ్చింది. మినిమల్ మేకప్, నీట్ హెయిర్ స్టైల్, సబ్టిల్ ఎక్స్‌ప్రెషన్స్‌తో సింపుల్‌గా కనిపించినప్పటికీ, ఆమె లుక్ మాత్రం చాలా స్టైలిష్‌గా నిలిచింది. ఆమె టోన్డ్ ఫిజిక్ ఈ అవుట్‌ఫిట్‌లో మరింత హైలైట్ అయింది. ఇక అమ్మడి కెరీర్ విషయానికి వస్తే, లక్ష్మీ కళ్యాణం ద్వారా టాలీవుడ్‌కు పరిచయమైన కాజల్, చందమామ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లోని అగ్రహీరోల సరసన నటించి స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. కొన్నేళ్ల పాటు ఇండస్ట్రీలో అగ్రస్థానంలో కొనసాగిన ఆమె, పెళ్లి మరియు ప్రెగ్నెన్సీ కారణంగా కొంతకాలం కెరీర్ బ్రేక్ తీసుకున్నారు. తరువాత మళ్లీ సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చిన కాజల్, పాత్రల ఎంపికలో కొత్తదనాన్ని చూపిస్తున్నారు.







## ట్రైటర్స్' తెలుగు వర్షన్‌కు తేజ సజ్జా హోస్ట్

యంగ్ హీరో తేజ సజ్జా ఇప్పుడు తన కెరీర్‌లో కొత్త దిశగా అడుగు వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయిన రియాలిటీ ఫార్మాట్ 'ది ట్రైటర్స్' తెలుగు వర్షన్‌కు ఆయన హోస్ట్ చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రైమ్ వీడియో ఇండియా ముంబయ్‌లో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో అధికారికంగా ప్రకటించింది. ఇటీవల వరుస సినిమాలతో సక్సెస్ సాధిస్తూ ప్రేక్షకుల్లో అద్భుతమైన క్రేజ్ తెచ్చుకున్న తేజ సజ్జ, ఇప్పుడు సినిమాలతో పాటు కొత్త ఫార్మాట్స్ వైపు కూడా దృష్టి పెడుతున్నారు. ది ట్రైటర్స్ తెలుగు ద్వారా ఆయన ప్రేక్షకులకు మరింత దగ్గరవ్వబోతున్నారు. ఈ రియాలిటీ షో ప్రపంచవ్యాప్తంగా తన ప్రత్యేక కాన్సెప్ట్‌తో పెద్ద హిట్ అయ్యింది. అదే థ్రిల్, టెన్షన్ తెలుగు వర్షన్‌లో కూడా ఉండబోతోంది. ఈ షోలో తేజ సజ్జ ఒక కొత్త అవతార్ లో కనిపించబోతున్నారు. హోస్ట్‌గా ఆయన స్టైల్, ఎనర్జీ ఈ షోకు మరింత ప్రత్యేకత తీసుకురానుంది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com